www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శుక్రవారం

# వెలుతురు

రంగారెడ్డి। 16, ఫిబ్రవరి 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 5 సంచిక: 268, పేజీలు: 12, వెల: రూ.5/-

## ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి



- మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు
- అన్ని విధాల ఏర్పాట్లు చేసిన అధికారులు
- వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క
- పాల్గొన్న మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ
- మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం

**మేడారం,ఫిబ్రవరి14 (వెలుతురు):** మేడారంలో నూతనంగా ఏర్పాటైన మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ

మిగతా.. 2లో

## పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు



Congress Parliamentary Party
Sonia Gandhi
Chairperson
14 फरवरी, 2024

रायबरेली के मेरे स्नेही परिवारीजन,

नमस्कार !

मेरा परिवार दिल्ली में अधूरा है। वह रायबरेली आकर - आप लोगों से मिलकर पूरा होता है। यह नेह - नाता बहुत पुराना है और अपनी ससुराल से मुझे सौभाग्य की तरह मिला है।

रायबरेली के साथ हमारे परिवार के रिश्तों की जड़ें बहुत गहरी हैं। आजादी के बाद हुए पहले लोकसभा चुनाव में आपने मेरे ससुर श्री फीरोज गाँधी जी को यहाँ से जिताकर दिल्ली भेजा। उनके बाद मेरी सास श्रीमती इंदिरा गाँधी जी को आपने अपना बना लिया। तब से अब तक, यह सिलसिला जिंदगी के उतार-चढ़ाव और मुश्किल भरी राह पर प्यार और जोश के साथ आगे बढ़ता गया और इस पर हमारी आस्था मजबूत होती चली गई।

इसी रौशन रास्ते पर आपने मुझे भी चलने की जगह दी। सास और जीवनसाथी को हमेशा के लिये खोकर मैं आपके पास आई और आपने अपना आँचल मेरे लिये फैला दिया। पिछले दो चुनावों में विषम परिस्थितियों में भी आप एक चट्टान की तरह मेरे साथ खड़े रहे, मैं यह कभी भूल नहीं सकती। यह कहते हुए मुझे गर्व है कि आज मैं जो कुछ भी हूँ, आपकी बदौलत हूँ और मैंने इस भरोसे को निभाने की हरदम कोशिश की है।

अब स्वास्थ्य और बढ़ती उम्र के चलते मैं अगला लोकसभा चुनाव नहीं लड़ूँगी। इस निर्णय के बाद मुझे आपकी सीधी सेवा का अवसर नहीं मिलेगा, लेकिन यह तय है कि मेरा मन-प्राण हमेशा आपके पास रहेगा। मुझे पता है कि आप भी हर मुश्किल में मुझे और मेरे परिवार को वैसे ही संभाल लेंगे जैसे अब तक संभालते आये हैं।

बड़ों को प्रणाम ! छोटों को स्नेह ! जल्द मिलने का वादा !

आपकी,

- రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను
- మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు
- రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

**రాయబరేలీ,ఫిబ్రవరి14 (వెలుతురు):** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ తన నియోజక వర్గమైన రాయబరేలీ వాసులకుఒక లేఖ రాశారు. నేడు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా.. ఇన్నాళ్లుగా తమ కుటుంబాన్ని ఆదరించిన రాయబరేలీ వాసులను ఉద్దేశిస్తూ రాసిన ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ' పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు. రాయ్‌బరేలీతో మా కుటుంబానికి ఉన్న బంధాన్ని మాటల్లో చెప్పలేను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మీరు మా మామగారైన ఫిరోజ్ గాంధీని మీ ప్రతినిధిగా లోక్‌సభకు పంపారు. ఆ తర్వాత మా అత్తయ్య ఇందిరా గాంధీనీ మీరు మీ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఊహించని పరిస్థితిలో నా అత్తగారిని, నా జీవిత భాగస్వామిని కోల్పోయిన తరువాత నేను రాయబరేలీ రావాల్సివచ్చింది. ఆ కష్టకాలంలో మీరంతా

మిగతా.. 2లో

## ఇది ప్రజాప్రభుత్వం..

- ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం
- తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి
- అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,ఫిబ్రవరి14 (వెలుతురు):** తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని.. ప్రజలకు సేవచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సామాజిక సమానత్వంలో భాగంగా బడ్జెట్‌లో కేటాయింపు చేశామని ఆయన తెలిపారు. గతంలో ఏటా బడ్జెట్‌ను 20 శాతం పెంచుకుంటూ పోయారన్నారు. గత ప్రభుత్వం రాజస్థాన్‌లో బడ్జెట్ కంటే అధికంగా ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు. రాజస్థాన్‌లో రూ.2.5 లక్షల కోట్లు బడ్జెట్ పెడితే గత ప్రభుత్వం రూ.2.9 లక్షల కోట్లు

మిగతా.. 2లో



## త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

### యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

- విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు తీసుకొస్తాం
- పదేళ్లు నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత

**హైదరాబాద్,ఫిబ్రవరి14 (వెలుతురు):** త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వాళ్ల ఉద్యోగాలు ఊడ గొట్టగానేనిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీలో కూడా నియామకాలు చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పుకొచ్చారు. నువ్వు రాజీనామా చెయ్ తాను చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు అంటున్నారన్నారు. హరీష్ రావును చూస్తుంటే

మిగతా.. 2లో

## తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం...

- తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తాం
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు
- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి14 (వెలుతురు):** హైదరాబాద్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూలమాలుల వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు.

మిగతా.. 2లో



## మోడీ చొరవతోనే కొమురవెల్లికి రైల్వేస్టేషన్

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ కు శంకుస్థాపన





**సిద్దిపేట,ఫిబ్రవరి14 (వెలుతురు):** కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం మల్లన్న పాదాల చెంత రైల్వే స్టేషన్ నిర్మించాలని ప్రధాని మోడీ ఆదేశించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితెలిపారు. సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ ఏర్పాటుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. రైల్వే స్టేషన్ నిర్మాణానికి సహకరించిన రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. "కొమురవెల్లి కొండ ప్రాంతం కాబట్టి చుట్టు ప్రక్కల ఏటవాలుగా ఉండటం వల్ల స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా లేదని గతంలో నివేదిక ఇచ్చారు. ప్రధానమంత్రిని చాలాసార్లు కలిసి కొమురవెల్లి మల్లన్న స్వామి విశిష్టత వివరించాను. వెంటనే మోడీ.. రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌కి రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మోడీ కృషితో ఈరోజు రైల్వేస్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నాం." అని కిషన్‌రెడ్డి తెలిపారు.

మిగతా.. 2లో

## ఎలక్ట్రోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

- విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకోతో సమానం
- విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందే
- దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదు
- ఎలక్షన్ బాండ్ల పేరుతో దొంగాటకు సుప్రీం చెక్




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14 (వెలుతురు):** రాజకీయ పార్టీలకు ఎలక్షన్ బాండ్ల పేరుతో విరాళాలు ఇవ్వటం క్విడ్ ప్రోకో కిందకే వస్తుందని సుప్రీం కోర్టు కాసేపటి క్రితం సంచలన తీర్పునిచ్చింది. సదరు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు రహస్యంగా ఉంచటం తగదని, 2019 నుంచి వచ్చిన ఆ విరాళాల వివరాలను, దాతల పేర్లను వెల్లడించాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఎలక్షన్ బాండ్లమీద దేశవ్యాప్తంగా మారోసారి చర్చ జరుగుతుతోంది. ఇంతకీ ఈ బాండ్లు ఏమిటి? వీటి నేపథ్యమేమిటో ఓసారి అవలోకిద్దాం. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చింది. 2017 ఆర్థిక బిల్లు ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టారు. 2018లో ఇవి అమల్లోకి వచ్చాయి. నల్లధనం, అవినీతిని అరికట్టేందుకు.. రాజకీయ పార్టీలకు విరాళాల విషయంలో పారదర్శకత తీసుకొచ్చేందుకు వీటిని తీసుకొచ్చామని అప్పట్లో చెప్పింది. బ్యాంక్ ద్వారా జారీ అయ్యే ఈ వడ్డీరహిత ఎన్నికల బాండ్లను డోనర్(దాత) కొనుగోలు చేస్తారు. చెక్కు లేదా డిజిటల్ పేమెంట్ ద్వారా ఇది జరుగుతుంది. విరాళాలిచ్చేవారి రక్షణ కోసమే ఇది. ఈ గోప్యత పాటించకుంటే.. ప్రధానంగా డోనర్లు వాణిజ్యవేత్తలైన పక్షంలో రాజకీయ వివాదాలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఆ బాండ్లను తనకు

మిగతా.. 2లో



## కాంగ్రెస్ హామీలకు దేశ బడ్జెట్ కూడా సరిపోదు

- ఆర్థికమంత్రి చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు
- బడ్జెట్‌ను కూడా చాలా తెలివిగా ప్రవేశపెట్టారు
- అమలుకు నోచుకోలేని హామీలిచ్చారు
- ఆ విషయం భట్టికి కూడా తెలుసు
- బడ్జెట్‌పై బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి14 (వెలుతురు):** తెలంగాణ ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క చాలా తెలివిగా వ్యవహరిస్తురని.. అందుకే బడ్జెట్‌ను కూడా చాలా తెలివిగా ప్రవేశపెట్టారని బీజేపీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోలేని హామీలిచ్చారని భట్టికి కూడా తెలుసు అని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు రాష్ట్ర బడ్జెట్ కాదు కదా.. దేశ బడ్జెట్ కూడా సరిపోదని వ్యాఖ్యానించారు.

మిగతా.. 2లో



## బాధితులకు అండగా నిలిచేవే భరోసా కేంద్రాలు

- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**మెదక్,ఫిబ్రవరి14 (వెలుతురు):** మహిళలు, చిన్నారులు ఎలాంటి వేదనకు గురి కాకుండా ప్రభుత్వ యంత్రాంగం మేమున్నామని తెలిపేది భరోసా కేంద్రమని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ.2 కోట్లతో మెదక్‌లో నిర్మించిన భరోసా కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ముఖ్య ఉద్దేశం మహిళలు, పిల్లలపై ఎలాంటి లైంగిక దాడికి గురైనా తక్షణమే వారిని ఆదుకోవాలన్నారు. కౌన్సెలింగ్ ఇచ్చి కేసు రిజిస్టర్ చేసుకునీ వైద్యం అందించాలన్నారు. అలాగే కేసు నమోదు అయినప్పుడు ఆర్థిక సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు. చివరగా జడ్జిమెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని చెప్పారు. 2022 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు 135 కేసులు నమోదు అయ్యాయని, వారికి సుమారు రూ.27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. మహిళలు, పిల్లలు ఎలాంటి మానసిక వేదనకు గురికాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. భరోసా కేంద్రాలు రాని జిల్లాల్లో త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

# ఇది ప్రజాప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు పెట్టారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో మాదిరిగా 20 శాతం అధికంగా బడ్జెట్ పెడితే ప్రమాదంగా మారుతుందన్నారు. రాష్ట్రంపై ప్రస్తుతం మొత్తం రూ. 7.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాలు పూర్తి చేస్తామని భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 16 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా అభద్దాలతో బడ్జెట్ ను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని భట్టివిక్రమార్క అన్నారు. కానీ గత పాలకులు హామీలు అమలు చేయకపోవడం వల్ల అలాగే ఉండిపోవాల్సి వచ్చిందన్నారు.

# మోడీ చొరవతోనే కొమురవెల్లికి రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

"గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వేల విషయంలో చాలా వివక్ష చూపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధి కోసం అనేక లైన్ల నిర్మాణాలు చేపట్టారు. సుమారు 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్, రూ.450 కోట్లతో కాచిగూడ రైల్వే స్టేషన్, కొత్తగా చర్లపల్లి రైల్వే టర్మినల్ నిర్మాణం చేసుకుంటున్నాం. గత యూపీఏ పాలనలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ.251 కోట్లు నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు రూ.6వేల కోట్లకు పెంచారు. గత తొమ్మిదేళ్లలో రూ. 30 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రైల్వే కోసం ఖర్చు పెట్టారు." అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. "మొట్టమెదటిసారిగా మెదక్ రైల్వే స్టేషన్‌ను నేనే ప్రారంభించాను. సిద్దిపేట రైల్వేలైన్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రైల్వే లైన్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రూ.26 వేల కోట్లతో నిర్మిస్తున్న రీజనల్ రింగ్ రోడ్‌ని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అంకితం చేయబోతున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ల్యాండ్ కోసం రూపాయి ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తే తొందరలోనే రీజినల్ రింగ్ రోడ్ పూర్తవుతుంది. రింగ్ రోడ్ పూర్తయిన తర్వాత 8, 9 జిల్లాలను కలిపే రింగ్ రైల్వే లైన్‌ను కూడా ఏర్పాటు చేస్తాం." అని వెల్లడించారు. "సిద్దిపేట–మనోహరబాద్ రైల్వే లైన్ ద్వారా రైతుల ఉత్పత్తులను సరఫరా చేస్తాం. కొమురవెల్లి రైల్వే స్టేషన్ నుంచి దేవాలయం వరకు పక్కా రోడ్డు నిర్మాణం చేయబోతున్నాం. టికెట్ బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ హాల్ నిర్మిస్తాం. ఫ్రీ వైఫై కూడా అందిస్తాం. మల్లిఖార్జున స్వామి పాదాల చెంత అత్యంత ఆధునికంగా రైల్వే స్టేషన్ నిర్మించుకుంటున్నాం." అని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పూజలు చేశారు.

# పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు. నన్ను రెండు సార్లు మీ ప్రతినిధిగా ఎంచుకుని లోక్‌సభకు పంపారు. నేను ఈ రోజు ఈ స్థితిలో ఉండటానికి రాయబరేలీ వాసులైన మీరే కారణం. ఈ కాలంలో నేను నా వంతుగా మీరు నామీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నించాను. పెరుగుతున్న నా వయసు, ప్రస్తుత నా ఆరోగ్య పరిస్థితి కారణంగా నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నాను. ఈ విషయం నాకు బాధ కలిగించినా.. నా మనసు మీతోనే ఉంటుంది. ఇప్పటివరకు అనేక విధాలుగా మా కుటుంబానికి అండగా నిలిచిన మీరంతా రాబోయే రోజుల్లోనూ ఇదే రీతిన మాకు అండగా నిలుస్తారని నాకు తెలుసు. త్వరలోనే వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను' అని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాయబరేలీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ప్రియాంక గాంధీ తొలిసారి పోటీ చేయనున్న స్థానంగా రాయబరేలీ నిలవనుంది. ఆది నుంచి గాంధీ కుటుంబానికి పట్టున్న ఈ స్థానం నుంచే ప్రియాంకా గాంధీ పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు సూచిస్తున్నారు. 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా మోదీ హవా నడిచినా, యూపీలో అది మరింత ప్రబలంగా కనిపించినా.. రాయబరేలీలో మాత్రం సోనియా గెలిచి సత్తా చాటారు. ఎంపీగా సోనియా గాంధీ రాయబరేలీని పారిశ్రామికంగా పరుగులెత్తించారు. కపుర్తల, పెరంబూర్‌లలో ఉన్న రైలు పెట్టెల తయారీ కర్మాగారాలకు అదనంగా మూడవ అధునాతన కర్మాగారాన్ని రాయ్‌బరేలీలో నిర్మింపజేశారు. ఇదిగాక.. ఎన్టీపీసీ, ఎయిమ్స్, నిఫ్ట్?, నైపర్, బిర్లా సిమెంట్స్, రాయ్‌బరేలీ టెక్స్‌టైల్ మిల్లు, స్పిన్నింగ్ మిల్లు వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, సంస్థలను ఏర్పాటు చేయడంతో ఆమెను రాయబరేలీ వాసులు గుండెల్లో పెట్టుకుంటూ వచ్చారు. 1952లో ఫిరోజ్‌గాంధీ, 1967, 1971 లో ఇందిరాగాంధీ ఇక్కడి నుంచి ఎన్నికయ్యారు. 1977లో ఇందిరా గాంధీ.. రాజ్ నారాయణ్ యాదవ్ చేతిలో పరాజయం పాలైనా 1991 ఎన్నికల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఈ సీటును నిలబెట్టుకుంటూ వచ్చారు. ఈ స్థానంలో 1996, 1998 ఎన్నికల్లో మాత్రమే ఈ స్థానంలో భాజపా గెలిచింది. 2004 నుంచి నేటి వరకు సోనియా గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వచ్చారు.

# కాంగ్రెస్ హామీలకు దేశ బడ్జెట్ కూడా సరిపోదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ హామీలు నెరవేరాలంటే ఏడాదికి లక్ష యాభై వేల కోట్లు కావాలన్నారు. ఏటా మహాలక్ష్మి పథకానికి 17 వేల కోట్లు కావాలని.. కానీ బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కువగా ఉన్నాయని.. బడ్జెట్లో కేటాయించిన నిధులు మాత్రం నిల్‌గా ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో కట్టే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని.. ఆవాస్ యోజన కింద నిర్మించే ఇళ్లకు ఇందిరమ్మ పేరే కాకుండా వాజ్‌పేయ్ పేరు కూడా పెట్టాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రజలకు చెప్పాలని కోరారు. ఆర్థికంగా రాష్ట్రం నిర్వీర్యం అయ్యిందని చెబుతున్నారు.. మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు నిధులను ఎక్కడి నుంచి సమకూరుస్తారో చెప్పాలని నిలదీశారు. మీరు కూడా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తారా? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.

## ఖతార్ ఎమిర్‌తో
# పీఎం మోడీ చర్చలు

ఖతార్,ఫిబ్రవరి14 (వెలుతురు): ప్రధాని నరేంద్రమోడీ గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారు. యూఏఈ పర్యటన ముగిసిన తర్వాత ఆయన ఖతార్ వెళ్లారు. ఇటీవల ఖతార్‌లో ఇజ్రాయిల్ తరుపున గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై 8 మంది భారతీయ మాజీ నేవీ అధికారులకు అక్కడి కోర్టు ఉరిశిక్ష విధించింది. అయితే, భారత్ దౌత్యమార్గాల ద్వారా ఒత్తిడి తీసుకురావడంతో ఖతార్ దిగివచ్చి వారందర్ని విడుదల చేసింది. ప్రస్తుతం వీరంతా ఇండియా చేరుకున్నారు. ఇదిలా ఉంటే, ఈ పరిణామం జరిగిన కొన్ని రోజులకే, ఈ రోజు ప్రధాని మోడీ, ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో గురువారం ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. దోహాలో భేటీ అయిన ఇరువురు దేశాధినేతలు పలు అంశాలపై చర్చించారు. ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత ఖతార్ దేశాన్ని ప్రధాని రెండోసారి సందర్శించారు. అంతకుముందు 2016లో ఆ దేశంలో పర్యటించారు. ముఖ్యంగా సీఎస్జీ, చమురు రంగాల్లో ఇరు దేశాల నేతలు చర్చించినట్లు సమాచారం. ఈ పర్యటనకు ముందు ప్రధాని నరేంద్రమోడీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో పర్యటించారు.

# ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చేసిందని గత నెలరోజులుగా భక్తులు లక్షలాదిగా తల్లులను దర్శించుకోవడానికి వస్తున్నారని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మా అధికారులు అన్ని విధాలుగా సిద్దంగా ఉన్నారని నూతన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరినీ సమన్వయము చేసుకొని జాతర విజయవంతం చేయాలి అని చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్రెం లచ్చు పటేల్ తో పాటు డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క శుభా కాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ద బోయిన జగ్గారావుతో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌గారు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు గురువారం మేడారంలోని హరిత హెూటల్ సమావేశం మందిరంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యం లో పారిశుధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అనసూయ సీతక్క, పంచాయతి రాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో భక్తుల తాకిడి రోజురోజుకి పెరుగుతుంది కాబట్టి అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. భక్తులకు ముఖ్యంగా నిరంతరం త్రాగు నీరు అందిచలని అన్నారు. జాతర లో జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీరాజ్ కమిషనర్ మాట్లాడుతూ జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు చిత్త శుద్ధితో సమన్వయంతో సేవలు అందించాలని జాతరలో ముఖ్యంగా గద్దెల ప్రాంగణంలో బెల్లం కొబ్బరి కాయలు శుభ్రం చేయాలని అలాగే జంపన్న వాగు సమీపం లో భక్తుల తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మిషనరీ యంత్రాల ద్వారా నిరంతరం విధులు నిర్వహించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబం ధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలి అని అన్నారు. జాతర లో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్ గా విభజించడం జరిగింది అని డి పి ఓ, డి ఎల్ పి ఓ ల ఆధ్వర్యం లో పారిశుధ్య పనులు జరుగుతాయని ఫీల్డ్ లో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ అధికారులకు కేటాయించిన జోన్ లలో విధులు నిర్వహించాలని ప్రతి జోన్ కు ఎంపిఓ స్థాయి అధికారి నీ కేటాయించడం జరిగింది అని జాతర సమయంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరిష్ , డి పి ఓ లు , డి ఎల్ పి ఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రోరల్ బాండ్స్ రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

నచ్చిన పార్టీకి డోనర్ విరాళంగా అందజేస్తారు. ఎన్నికల సంఘంలో నమోదైన రాజకీయ పార్టీలు ఆ బాండ్లను 15 రోజుల్లోగా నగదుగా మార్చుకుని తీరాలి.రాజకీయ పార్టీలకు గతంలో దొడ్డిదోవ పద్ధతుల్లో విరాళాలు అందేవి. ఇది అవినీతి, నల్లధనానికి దారి తీస్తుందనే వాదన మొదలైంది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బాండ్లు వచ్చాయి. అయితే ఈ పథకంలో కొన్ని నిబంధనలను గమనిస్తే.. పారదర్శకత నీటిమూటలాగే కనిపిస్తుంది. నగదు మూలాల గురించి డోనర్(వ్యక్తి/సంస్థ) వెల్లడించాల్సిన అవసరం లేదనేది ఓ నిబంధన. రాజకీయ పార్టీలు కూడా ఆ విరాళాలు ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఇలా కొనుగోలు చేసిన బాండ్లను డోనర్లు ఏ రాజకీయ పార్టీకి అందజేశారన్నవిషయం వారు వెల్లడిస్తే తప్ప బయట ప్రపంచానికి తెలియదు.తమ లాభనష్టాల నివేదికలో కంపెనీలు ఈ ఎన్నికల బాండ్లను చూపించనక్కర్లేదు. పైగా కార్పొరేట్ విరాళాలు 7.5% మించరాదన్న సూత్రం ఈ బాండ్ల విషయంలో వర్తించదు. అలాగే కంపెనీలు ఏవైనా 3 ఏళ్లుగా మనుగడలో ఉంటే.. రాజకీయ పార్టీలకు విరాళాలు అందజేసేందుకు అర్హత ఉన్నట్టే. డొల్ల కంపెనీలకు ఊతమిచ్చేందుకు ఇది పరోక్షంగా దోహదపడుతుందనేది సుస్పష్టం. నల్లధన ప్రవాహానికి ఇదో రాచమార్గంగా మారిందనేది అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వాదన. ఎన్నికల బాండ్లను వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో ఏడీఆర్ 2017లో పిటిషన్ వేసింది. 2019, 2021లలో బాండ్ల జారీపై స్టే కోరినా .. సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్బీఐ మాత్రమే బాండ్లను జారీ చేస్తుంది కాబట్టి.. కొనుగోలుదారుల వివరాలను తెలుసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీలు ఈ సమాచారాన్ని తమకు అనువుగా వినియోగించుకునే ప్రమాదమూ ఉంది. లెక్కలకు మించి ఆదాయం ఉన్న సంస్థలు/వ్యక్తులు బాండ్లను విరాళంగా అందజేసి.. అధికార పార్టీలను ప్రసన్నం చేసుకునే సౌలభ్యం ఈ పథకంలో ఉండటం గమనార్హం. బాండ్ల ద్వారా విరాళాలు అందుకోవడంలో అధికార పార్టీలదే అగ్రస్థానమనేది సుస్పష్టం. ఏడీఆర్ తన పిటిషన్లో ఎన్నో విషయాలను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన ఆడిట్ నివేదికలు, ఆదాయపన్ను నివేదికలను పరిశీలిస్తే ఎన్నికల బాండ్లతో అధిక లబ్ధి చేకూరింది బీజేపీకేనని తెలుస్తోంది. ఏడీఆర్ నివేదిక మేరకు 2019–20లో బీజేపీ అత్యధిక మొత్తంలో(రూ.1651.022 కోట్లు) ఖర్చు చేసింది. కాంగ్రెస్ (రూ.998.158 కోట్లు), టీఎంసీ (రూ.107.277కోట్లు) ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. ఆ ఏడాది రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్న బాండ్ల విలువ రూ.3429.56 కోట్లు. ఆ మొత్తంలో నాలుగు ప్రధాన రాజకీయ పార్టీలు(బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ, ఎన్సీపీ) 87.29% మేర దక్కించుకున్నాయి. అనేక దేశాలు ఎన్నికల్లో బ్లాక్ మనీ ప్రభావాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని కేంద్రం సుప్రీంకోర్టులో వాదనలు వినిపించింది. భారత్ లో నల్లధనాన్ని అరికట్టడానికి డిజిటల్ పేమెంట్ విధానం అమలు చేస్తున్నామని తెలిపింది. 2.38 లక్షల డొల్ల కంపెనీలపై యాక్షన్ తీసుకున్నామని పేర్కొంది. వైట్ మనీ రాజకీయ పార్టీలకు విరాళాలుగా అందేలా చేయడానికి ఎన్నికల బాండ్ల పథకం ఉద్దేశమని చెప్పింది. అధికార పార్టీకే అధిక విరాళాలు ఎందుకు వెళ్తున్నాయని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రశ్నించారు. కారణమేంటని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ద్వారా సమకూరిన నిధులను ఎన్నికల సంఘం వద్ద ఉంచి.. అన్ని పార్టీలకు సమానంగా పంపిణీ చేయాలని సూచించారు. అప్పుడు అసలు విరాళాలే రావని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమాధానమిచ్చారు. ఈ పిటిషన్లపై కేంద్రం తరఫున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టులో అఫిడవిట్ సమర్పించారు. ఎన్నికల బాండ్ల నిధుల మూలాలకు సమాచారం తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు లేదని ఈ అఫిడవిట్ లో పేర్కొన్నారు.

# త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని.. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుదని గుర్తుచేశారు. పదేళ్లు మంత్రిగా ఉండి హరీశ్‌రావు ఏం చేశారు? అని సీఎం నిలదీశారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. 3,650 రోజులు అధికారంలో ఉండి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టామని.. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా? అని రేవంత్‌రెడ్డి అడిగారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేశారని తెలిపారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే గత ప్రభుత్వం పాఠశాలలు మూసేసిందని ఆరోపించారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గురుకుల పాఠశాలలన్నీ ఒకే గొడుకు కిందకు తీసుకొస్తామని ప్రకటించారు. 20 ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని.. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తామని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాల్లో దీనికి కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష
## టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి14 (వెలుతురు): టీఎస్ పాలిసెట్–2024 నోటిఫికేషన్ విడుదలైంది. 2024–25 విద్యాసంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22. ఎస్సీ, ఎస్టీలు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 లోపు, రూ. 300 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహించిన 12 రోజులకు ఫలితాలను వెల్లడించనున్నారు.

# తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

బంజారాలను ఎస్టీల్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు.సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన. సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్



మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఈ ప్రాంతాన్ని పౌరఘడ్, సేవాఘడ్‌గా పిలుస్తారు. ప్రతి తండాలో తప్పనిసరిగా సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించికున్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో గిరిజనులు పయనిస్తున్నారు.

## రేణుకా చౌదరి, అనిల్ యాదవ్‌లకు
# బీఫామ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి14 (వెలుతురు): తెలంగాణ కాంగ్రెస్ నుంచి ఇద్దరు ప్రముఖులు రాజ్యాసభకు వెళుతున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి, సికింద్రాబాద్ DCC అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇవాళ B–ఫామ్ అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీరిద్దరికీ లాంఛనంగా బీ–ఫామ్‌లు అందించారు. కాంగ్రెస్‌కు సరిపడా సంఖ్యాబలం ఉండటంతో, రేణుకాచౌదరి–అనిల్ కుమార్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారు అయినట్లే. పార్టీకి చాలాకాలంగా చేసిన సేవలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్‌గా ఉన్న గుర్తింపే రేణుకకు రాజ్యసభ అవకాశం రావడానికి కారణంగా తెలుస్తోంది.



ఈసారి ఖమ్మం పార్లమెంట్‌కు పోటీ చేద్దామని రేణుకాచౌదరి అనుకున్నారు. అప్లికేషన్ కూడా పెట్టారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నేత, కేంద్రమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న రేణుక విషయంలో ఏం జరుగుతుంది అని అంతా ఆసక్తిగా చూస్తున్న వేళ.. ఆమెను పెద్దల సభకు పంపాలని పార్టీ నిర్ణయించింది. ఇక మరోనేత అనిల్ కుమార్ యాదవ్.. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు. ఎంతో కాలంగా అంజన్ కుటుంబానికి కాంగ్రెస్‌తో అనుబంధం ఉంది. యువనేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు అనిల్. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు అవకాశం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. యాదవ ఓటర్లను ఆకర్షించడమే టార్గెట్‌గా అనిల్‌కు రాజ్యసభ సీటు ఇచ్చింది కాంగ్రెస్ అధిష్టానం. ఇక రాజ్యసభకు రెండోస్సారి వెళుతున్నారు వద్దిరాజు రవిచంద్ర. పార్టీ అధినేత కేసీఆర్, రాజ్యసభ అభ్యర్థి అయిన వద్దిరాజుకు బీ–ఫామ్ అందించారు. బీ–ఫామ్ అందుకున్న వద్దిరాజు రవి చంద్రని– అసెంబ్లీ ప్రాంగణంలో కేటీఆర్, హరీష్‌రావు, కడియం శ్రీహరి తదితరులు అభినందించారు. వద్దిరాజు రవిచంద్ర ప్రముఖ వ్యాపారవేత్త. ఈ ఏడాది ఏప్రిల్ 9వ తేదీన రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగియనుంది. వద్దిరాజు రవిచంద్రకు గాయత్రి రవిగా పిలుస్తారు. ఆయన తెలంగాణ గ్రానైట్ క్వారీ ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన బలమైన నేత. 2018లో కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టినా.. 2019లో BRSలో చేరారు. 2022లో రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రెండోసారి ఆయనకు ఎంపీగా కొనసాగే అవకాశం వచ్చింది.

## మహా కుంభాభిషేకానికి
# ముస్తాబవుతున్న శ్రీశైలం
### ప్రతి 12 సంవత్సరాలకు మహా కుంభాభిషేకం

శ్రీశైలం,ఫిబ్రవరి14 (వెలుతురు): ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే పవిత్రమైన మహా కుంభాభిషేకం కార్యక్రమానికి శ్రీశైలం సిద్ధమైంది. తొలుత గత ఏడాది మేలో జరగాల్సి ఉండగా పలు కారణాల వల్ల వాయిదా పడింది. రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలం భక్తుల రద్దీ, రోజువారీ ఆచార వ్యవహారాల పరంగా తిరుమలను పోలి ఉంటుంది. ముఖ్యమైన సందర్భాలు, సెలవులు, ఇతర పవిత్ర దినాలలో ఈ దేవాలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు.

దీంతో ఆలయ నిర్వాహకులు భక్తులకు మెరుగైన సౌకర్యాలను అందిస్తున్నారు. ఉత్సవ కలశాల నుండి పవిత్ర జలం చిలకరించే ఆధ్యాత్మిక కార్యక్రమం. ఈ పండుగ సాంప్రదాయకంగా హిందూ దేవాలయాలలో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఆలయం నిర్వహిస్తుంటుంది. ఆధ్యాత్మిక శక్తిని పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాని నిర్వహిస్తారు. శ్రీశైలం దేవస్థానం మొదట మే 2023లో ఆచారాన్ని ప్లాన్ చేసింది. ఏర్పాట్ల కోసం సుమారు రూ. 3 కోట్లు ఖర్చు చేసింది. వేద పండితులు సాంప్రదాయ కార్యక్రమానికి తేదీలను సూచించారు. కానీ అనివార్య కారణాల వల్ల అది వాయిదా పడింది. కానీ ఈ సంవత్సరం మాత్రం ఆలయం మహా కుంభాభిషేకం నిర్వహించాలని నిర్ణయించింది. కానీ ఇంకా తేదీలను ఖరారు చేయాల్సి ఉంది. శైవ సంప్రదాయం ప్రకారం.. శివాలయాలు ఆచారాలను ఎలా నిర్వహించాలో, ఆలయ సంప్రదాయాలను ఎలా అనుసరించాలో సూచనల కోసం కంచి, శృంగేరి పూజారులను సంప్రదించాల్సి ఉంది. త్వరలో ఎన్నికలు సమీపిస్తున్నందున సంబంధిత మంత్రి, ఇతరులను ఆహ్వానించడానికి ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలోగా పూజలు పూర్తి చేయాలని ఆలయ అధికారులు యోచిస్తున్నారు.



## ఘనంగా కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం

# జయంతి వేడుకలు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం జయంతి వేడుకలను ఘనంగా సంఘ జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధుడని కొని యాడారు... ట్యాంకు బండిపై విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో గీతా పనివారల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య, కంతమహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు రాపర్తి కరుణాకర్,మొగుదల సత్తయ్య పాలకుర్ల యాదయ్య, వీరమల్ల యాదయ్య,నీళ్ల యాదయ్య, లింగస్వామి, ముత్యాలు, యాదయ్య, స్వామి, చంద్రయ్య, ఐటిపాముల అంజయ్య, పల్లె రాములు, రాములు, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మహా పడిపూజను విజయవంతం చేయండి

**వెలుతురు, నారాయణఖేడ్ ఫిబ్రవరి 15:**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని చారిత్రాత్మక కాశీనాథ్ ఆలయంలో శివ స్వాముల ఆధ్వర్యంలో ఈనెల 16 శుక్రవారం రోజున నిర్వహించనున్న మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ



గురుస్వాములు, శివ స్వాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అభిషేకము, మహా హారతి, మహా అన్నప్రసాద కార్యక్రమాలు ఉంటాయని నియోజకవర్గ శివ స్వాములు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ బోలా శంకరుడి కృపా కటాక్షాలు పొందాలని వారు కోరారు.

## ఘనంగా సేవాలాల్

# జయంతి కార్యక్రమం

**నారాయణఖేడ్,వెలుతురు, ఫిబ్రవరి 15:**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణం జూకల్ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ అండ్ కాలేజీలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి కార్యక్రమాన్ని గురువారం స్కూల్ గ్రౌండ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగ్ బండార్, మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏటీపి శివ శంకర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను స్టూడెంట్స్ కు తెలియజేసి, అతని ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు





నడుచుకోవాలన్నారు. బంజారా జీవితాల్లో చైతన్యం తీసుకువచ్చి సమాజంలో గిరిజనులు కూడా ఒక భాగమేనని చెప్పారన్నారు. కార్యక్రమంలో స్టూడెంట్స్, టీచర్లు పాల్గొన్నారు.

## అన్నారం బీఆర్ఎస్ ఎంపీటీసీ లక్ష్మీ గారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్**

**అన్నారం వెలుతురు ఫిబ్రవరి 15:**
అన్నారం ఎంపీటీసీ -1 లక్ష్మీ, వారి కుమారుడు బాలకిషన్, నాయకులు మెడిపల్లి పాపయ్య, బేగరి యాదగిరి, డప్పు శ్రీనివాస్ ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు.



# పేద విద్యార్థుల్లో వెలుగులు నింపుతున్న హరీష్ రావు


**- టి హెచ్ ఆర్ కంప్యూటర్ ల్యాబ్**

**- రూ.50లక్షలతో సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు**

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారి చొరవతో సిఎస్ఆర్ నిధులతో సిద్దిపేట గర్ల్స్ హై స్కూల్ లో డిజిటల్ విద్యా బోధన**

**- త్వరలో గర్ల్స్ హై స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించనున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**





**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి15:**
సిద్దిపేట నియోజకవర్గం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో విద్యా రంగం లో విరాజిల్ళుతుంది ఇప్పటికే ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల గత ప్రభుత్వం లో హరీష్ రావు చొరవ తో నాట్కో వారి సౌజన్యం తో డిజిటల్ బోధన కంప్యూటర్ ల్యాబ్ తో కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్దారు అదే తరహా లో మల్టి పర్పస్ హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ లను అభివృద్ధి చేశారు ప్రస్తుతం గర్ల్స్ హై స్కూల్ లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి చొరవ తో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థుల కు డిజిటల్ బోధన కు 8 క్లాస్ రూమ్స్ లో 8 స్క్రీన్ లు ఏర్పాటు చేశారు దాదాపు 50లక్షల సిఎస్ఆర్ నిధులతో గర్ల్స్ హై స్కూల్ లో 21కంప్యూటర్స్ తో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు అయింది పనులు తుది దశకు చేరుకున్నాయ్ త్వరలోనే మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించనున్నారు... మా పాఠశాలను ఒక కార్పొరేట్ స్థాయి లో అభివృద్ధి చేస్తూ కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకి విద్యార్థులు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.. ఒక అన్నల... ఒక తండ్రి ల మాకు అన్ని రకాల విద్య ను ప్రోత్సహిస్తు పేద విద్యార్థుల్లో వెలుగులు నింపుతున్న హరీష్ రావు గారికి విద్యార్థులు మనస్ఫూర్తిగా థ్యాంక్స్ హరీష్ రావు సార్ అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా..

**పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**వెలుతురు న్యూస్, యాదాద్రి భువనగిరి జిల్లా:**
రామన్నపేట పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. గురువారం రామన్నపేట పట్టణంలోని 20.00 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా అని అయన అన్నారు. పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తి లేదన్నారు.
నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. రామన్నపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణ జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు.



## బాలవికాస దత్తత గ్రామాల్లో వున్నా

# తల్లిదండ్రులు లేని వికాస పిల్లల జన్మదిన వేడుకలు

**- ప్రతి ఒక్కరూ మానవత్వ దృక్పథంతో ముందుకు సాగాలి ప్రోగ్రాం మేనేజర్ లత**


**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి15:**
బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని టిటిసి భవనంలో సిద్దిపేట ఏరియాలో బాలవికాస దత్తత తీసుకున్న గ్రామాల్లో వున్నా తల్లిదండ్రులు లేని వికాస పిల్లల జన్మదిన వేడుకలను మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రామ్ మేనేజర్ లతా మాట్లాడుతూ బాలవికా సంస్థ దాదాపుగా తెలంగాణ వ్యాప్తంగా 1500 మంది తల్లిదండ్రులు లేని వికాస పిల్లలను గత 25 సంవత్సరాల నుండి చదివిపిస్తూ వారికి అమ్మ నాన్న లేని లోటును తీర్చడానికి ప్రతి సంవత్సరం ప్రతి ఏరియాలో ఉన్నటువంటి మా బాలవికాస మహిళాభివృద్ధి పథకంలో భాగంగా బాలవికాస మహిళల సమక్షంలో చిన్నారుల



జన్మదిన ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారికి ప్రతి ఒక్కరు చేయుత ఇవ్వాలని ప్రేమను పంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో మీటింగ్ వచ్చినటువంటి మహిళలందరికీ వారి ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్లాస్టిక్ వాడకం



వలన నష్టాలు వాతావరణ కాలుష్యం పలు అంశాలపై అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో బాలవికాస సిబ్బంది చల్లా రాజశేఖర్ రెడ్డి బాలవికాస ఆఫీస్ కోఆర్డినేటర్లు జ్యోతి మహిళ కోఆర్డినేటర్లు అన్నమేరి లక్ష్మీ సుజాత, మహిళలు వికాస పిల్లలు తదితరులు పాల్గొన్నారు.






## హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో

# తెలుగు భాషా చైతన్య సమితి స్టాల్ 254

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 15:**
36 హైదరాబాద్ బుక్ ఫేర్ ఎన్టీఆర్ స్టేడియంలో తెలుగు భాషా చైతన్య సమితి స్టాల్ నంబర్ 254కు ప్రముఖ కవులు రచయితలు మేధావులు స్టాల్‌కు వచ్చి అభినందిస్తున్నారు ప్రముఖ కవి పద్మశ్రీ ఆచార్య కొలక నూరి ఇనాక్ గారు వచ్చి మాట్లాడుతూ తెలుగు భాష చైతన్య సమితి కౌలందర్నీ కలిపి మంచి ప్రయత్నం చేస్తుందని అభినందించారు తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర శంకరం గారు మాట్లాడుతూ ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి గారు బడే సాబ్ గారు మంచి ప్రయత్నం చేస్తుందని అభినందించారు అందరి ఏకధాటిగా తీసుకురావడం చాలా కష్టం అలాంటిది అందరికీ ఒక స్టాల్ గా ఏర్పాటు చేసి తన పుస్తకాన్ని ప్రపంచానికి తెలియజేసినందుకు అభినందించారు ఈరోజు మా స్టాల్ కు వచ్చినవారు తంగిరాల చక్రవర్తి గోపి దగ్గరలో వచ్చి అభినందించారు.

# సంపాదకీయం..

## ప్రేమ పోరాటాలు ఇంకెన్నాళ్లు?

ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచం ఒక గ్రామంగా మారింది. ఫలితంగా భారతీయ సమాజం అనేక మార్పులను స్వీకరించింది. కానీ ఒక్క ప్రేమికుల విషయంలోనే మన సమాజ నైజం మారలేదు. దీనికి కారణం పాతుకుపోయిన కుల వ్యవస్థ. ఇది కేవలం మన దేశంలో మాత్రమే ఉంది. ఏ కులంలో పుట్టినవాడు ఆ కులంలోనే వివాహం చేసుకోవాలి. ఈ దుర్మార్గం ఒక్క మన దేశంలోనే ఉంది. అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అని తేడా లేకుండా మనుస్మృతి మానసిక చట్టాలను అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళ్లు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. ఆస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మ్లలె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానీవాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. ఆధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది.

రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

# లోక్‌సభలో ముగిసిన సోనియా శకం...

గత పాతికేళ్లుగా లోక్‌సభలో అత్యంత క్రియాశీలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇప్పుడు రాజ్యసభను ఎంచుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఎనిమిదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆమె కాంగ్రెస్ పగ్గాలు చేపట్టారు.. పార్టీని రెండుసార్లు అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించారు.. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా యూపీఏ ఛైర్‌పర్సన్‌గా రాజకీయాల్లో సోనియా గాంధీ ఎంతో హుందాగా వ్యవహరించారు. దాదాపు 25 ఏళ్ల పాటు వరుసగా లోక్‌సభ సభ్యురాలిగా పనిచేసిన ఆమె.. త్వరలో రాజ్యసభలో అడుగుపెట్టనున్న వేళ ప్రస్తుతం రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం గురించి



సర్వత్రా చర్చ మొదలైంది. రాజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. ఈ స్థానం నుంచి సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్నారు. బుధవారం నామినేషన్ వేశారు.

నెహ్రూ కుటుంబంలో ఇందిరాగాంధీ తర్వాత రాజ్యసభకు వెళ్తున్న రెండో కుటుంబ సభ్యురాలిగా కూడా సోనియా గాంధీ నిలవబోతున్నారు. 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ సీట్లకు జరుగుతున్న ఈ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27న జరగనుంది. మరోవైపు ఇప్పటివరకూ యూపీలోని రాయ్ బరేలీ సీటు నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచిన సోనియా ఈసారి రాజ్యసభను ఎంచుకోవడంతో ఆ స్థానంలో ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ బరిలోకి దిగే అవకాశం ఉంది. సోనియా 1999లో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ, కర్ణాటకలోని బళ్లారి లోక్‌సభ స్థానాల నుంచి ఏకకాలంలో పోటీ చేసి రెండింటా గెలుపొందారు. అమేఠీ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004 ఎన్నికల్లో పార్టీ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి మారారు. అప్పటి నుంచి లోక్‌సభకు ఎన్నికవుతూ వచ్చారు. అమేఠీలో రాహుల్ గాంధీ ఓటమి చవిచూసినా.. సోనియా మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడంలో సోనియా గాంధీ కీలక భూమిక పోషించారు. ఆ సమయంలో ప్రధాని పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. విపక్షాలకు ఆయుధం (ఇటలీ పౌరురాలు) కాకూడదన్న ఉద్దేశంతో పార్టీ వ్యవహారాలకే పరిమితమయ్యారు. గాంధీ కుటుంబం నుంచి వారసులుగా రాహుల్ గాంధీ మాత్రమే ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. 2019 ఎన్నికల్లో అమేఠీ నుంచి ఓటమి చవిచూసిన రాహుల్.. ప్రస్తుతం కేరళలోని వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు పార్టీ పదవుల్లో కొనసాగుతున్నప్పటికీ. ప్రియాంక గాంధీ మాత్రం ఇప్పటివరకు ఎన్నికల బరిలో నిలవలేదు. ఆమె రాజకీయ రంగ ప్రవేశంపై ఎప్పటికప్పుడు ప్రచారం జరిగినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్న వేళ.. ప్రియాంక గాంధీ పొలిటికల్ ఎంట్రీపై ఊహాగానాలు జోరందుకున్నాయి. రాయ్‌బరేలీ నుంచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వెలువడుతు న్నాయి. మరోవైపు వయోభారం, అనారోగ్య కారణాల రీత్యా సోనియాగాంధీ లోక్‌సభ సీటును వదులుకుంటున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక పోటీ విషయంలో కాంగ్రెస్ పార్టీ త్వరలో నిర్ణయం ప్రకటించనుంది.

# ప్రత్యేక నీటిపారుదల చట్టాన్ని ప్రభుత్వం తీసుకురాబోతుందా..?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ఉన్నప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నీళ్లు నిధులు నియామకాల కోసం రాష్ట్రాన్ని సాధించుకున్నాము నీళ్లు కృష్ణ గోదావరి నదులు తెలంగాణ వెంబడి ప్రవహించిన కూడా తెలంగాణకు చుక్క నీరు అందని స్థితిలో తెలంగాణ ఉంది ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్న నీళ్లు మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తరలించుకు వెళ్లిన నాయకులు మీ రాయలసీమ లాంటి ప్రాంతాలకు నీళ్లు తీసుకెళ్లిన దాఖలాలు చాలా ఉన్నాయి నాగార్జునసాగర్ శ్రీశైలం కృష్ణానది వెంబడి పెద్ద ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్నా కూడా తెలంగాణ రైతాంగానికి చుక్క నీరందే స్థితిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మనం కళ్లా చూసాము కానీ ఎన్నో ప్రాణ బలిదానాల వల్ల తెలంగాణ తెచ్చుకున్న కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణలో నీళ్ల వాటా తేల్చని కేంద్రం కృష్ణా బోర్డుని పక్కదారు పట్టించిన కేంద్రం తెలంగాణ 2014 జూన్ 12న ఆవిష్కరణ అయిన తర్వాత నీళ్ల వాట కోసం కేంద్రంతో చర్చలు ప్రారంభించిన కూడా ఫలితం లేకుండా పోయింది మన నీళ్లు మాకే అనే నినాదంతో ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు నేర్పించడం మన వాటా మనం తీర్చుకోవడం గత ప్రభుత్వం చేసింది రైతాంగం కోసం కొత్త ప్రాజెక్టులో భాగంగా గోదావరిపై కాళేశ్వరం మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ వరకు మల్లన్న సాగర్ 50 టీఎంసీల సామర్థ్యం గల పెద్ద ప్రాజెక్టులో నిర్మించడం ఉమ్మడి మెదక్ నల్గొండ సూర్యాపేట సిరిసిల్ల సిద్దిపేట మహబూబ్నగర్ మహబూబాద్ సాగునీరు కోసం హైదరాబాద్ తాగునీరు కోసం ప్రభుత్వం నిర్మించింది కానీ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ ప్రాజెక్టు కొంగడం వల్ల నేడు నీళ్లు ఎత్తిపోష పరిస్థితి లేకపోవడం ఇప్పుడు ఈ ప్రాజెక్టులన్ని ప్రశ్నా అధికారం కావడ ప్రభుత్వం కొత్త కొత్త నీరు పాత్ర చట్టం కోసం ప్రభుత్వం ఆలోచించడం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించడం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించితే ఏం జరుగుతుంది కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించడంతో తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేకుండా పోతుంది ప్రభుత్వం కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటించవలసి వస్తుంది కేంద్రం సమాన వాటగా రెండు రాష్ట్రాలకు కృష్ణాజిల్లాలని విభజన చేస్తుంది. అప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా నష్టపోయారు పరిస్థితి ఏర్పడుతుంది ముఖ్యంగా నల్గొండ మహబూబ్నగర్ పాలమూరు ఎత్తిపోతల పథకం ఇలాంటి పథకాలు చాలా నష్టపోయే పరిస్థితిలో ఏర్పడతాయి ప్రభుత్వం లో ఉండే పెద్దలు నీటిపారుదల శాఖ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు దీనిపై ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించి యాసంగి పంటకు రైతులకు తక్షణమే నీరు విడుదల చేసి కొత్త చట్టాన్ని తీసుకురాబోయే ముందు ప్రజలతో చర్చలు జరిపించి గ్రామాలలో గ్రామ సభలు పెట్టి నీటి వాటాలపై చర్చలు జరిపించి ప్రజలకు న్యాయం అన్యాయం గురించి వివరించి తరపరి ఆలోచన ప్రభుత్వం చేయడం వల్ల ప్రజలకు రాష్ట్ర ప్రజలకు మంచి చేయడం జరుగుతుంది లేదంటే ప్రభుత్వం ఏకదాయ నిర్ణయాలు తీసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న ప్రజలకు కృష్ణా నది వెంబడి ఉన్న ప్రజలకు చానా వాటిక నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతుంటాయి కరువుతో విలవిల ఆడే పరిస్థితులు ఏర్పడతాయి ఒకే పంట పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుంది మనం చేసే చర్యల వల్ల తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణని తాకట్టు పెట్టి పరిస్థితి ఏర్పడుతుంది నీళ్ల కోసం నిధుల కోసం 60 సంవత్సరాలు పోరాటం చేసిన తెలంగాణ నేడు నీళ్లు దక్కలేదు అనుకుంటే తట్టుకోలేని తెలంగాణ గలగల పారే గోదావరి ఎండిపోతుంటే చూస్తూ ఊరుకుంటున్న కాలు గజ్జల గంతులు వేసుకుంటూ వెళ్లే కృష్ణమ్మ మన పొలాలకు నీరు రాదంటే కంటనీరు పెడుతుంది తెలంగాణ ప్రజలు కొత్త చట్టం తెచ్చేముందు ప్రజలతో ఆలోచన చేసే రైతాంగంతో చర్చలు నడిపించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూడా మేలు చేసిన వారు అవుతారు.

నాగార్జున సగర్ ప్రపంచంలోనే అతిపెద్ద రాతి కట్టడంగా ఉన్న ఈ ప్రాజెక్టు 110 చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగిన జలాశయం ఉంది. గరిష్ట నీటి సాయి మట్టం 590 అడుగులతో 408 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించారు. మొత్తం ఆనకట్ట 5 కిలోమీటర్ల పొడవు కాగా, ప్రధాన డ్యాం 1.7 కిలోమీటర్లు, కుడి ఎర్త్ డ్యాం 1.8 కిలోమీటర్లు, ఎడమ ఎర్త్ డ్యాం 2.5 కిలోమీటర్లు ఉంది. 26 క్రస్ట్ గేట్లతో అద్భుతంగా నిర్మించారు. ప్రపంచంలోనే అత్యధిక డిశ్చార్జి సామర్థ్యం కలిగిన కాలువగా కుడి కెనాల్ కు పేరుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో కట్టిన ఈ ప్రాజెక్టు దేశంలోని ప్రాజెక్టులకు తల్లి లాంటిది.

### 22 లక్షల ఎకరాలకు సాగునీరు..

తెలుగు రాష్ట్రాల్లోని ఐదు జిల్లాల్లో కుడి, ఎడమ కాలువల ద్వారా 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఈ ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు.. వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తోంది. కోట్ల గొంతుకలను తడుపుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు ఇది. హైలెవల్, లోలెవల్ కెనాల్ ద్వారా మరిన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎఎమ్మార్పీ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 600గ్రామాలకు తాగునీరు అందిస్తుంది.

### తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ వెలుగులు..

తెలుగు రాష్ట్రాలకు వరప్రదాయినిగా కాకుండా విద్యుత్ వెలుగులను కూడా అందిస్తోంది. బహుళార్థ సాధక ప్రాజెక్టుగా ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్.. సాగు, తాగు నీరే కాదు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్తు వెలుగులను కూడా విరిజిమ్ముతోంది. ఇది జాతీయ గ్రిడ్‌కు విద్యుత్ ఉత్పత్తికి కూడా



మూలం. కుడి కాలువ విద్యుత్తు కేంద్రం ద్వారా 90యూనిట్లు, ఎడమ కాలువ ద్వారా 60యూనిట్లు విద్యుత్తు, మెయిన్ పవర్ హౌజర్ నుంచి 815మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది. తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఈ మహా కట్టడం మహోన్నతమైన మానవ ప్రయత్నానికి మరుపురాని నివాళిగా నిలుస్తోంది. కరువు కాటకాలతో అల్లాడుతున్న రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టు అవసరమని భావించి నల్లగొండ జిల్లా నందికొండ వద్ద కృష్ణానదిపై ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి పాలకులు నడుం బిగించారు. ఇంతటి అపురూపమైన ఈ ప్రాజెక్టుకు సరిగ్గా 69 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10వ తేదీన నాగార్జునసాగర్ వద్ద శంకుస్థాపన చేశారు.

### శ్రీశైలం ప్రాజెక్టు.

కర్నూలు, కడప, నెల్లూరు, చిత్తూరు, నల్గొండ జిల్లాలతో పాటు చెన్నైకి తాగునీటి సరఫరాకు అవసరమైన నీటిని శ్రీశైలం ప్రాజెక్టు నుండి తీసుకునే ఏర్పాట్లతో ప్రాజెక్టు తొలి ప్రతిపాదనలకు మార్పులు జరుగుతూ వచ్చాయి. ఇందులో భాగంగా శ్రీశైలం కుడి ప్రధాన కాలువ రాయలసీమ ప్రాంతాలకు నీరు తిసుకువెళ్తుంది. ఎడమ కాలువ నల్గొండ జిల్లాకు నీటి సరఫరా చేస్తుంది.

కుడి ప్రధాన కాలువ: కర్నూలు జిల్లాలోని పోతిరెడ్డిపాడు గ్రామం వద్ద గల పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా శ్రీశైలం ప్రాజెక్టు నుండి బయలుదేరే 16.4 కి.మీ. పొడవైన ఈ కాలువ బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరి అంతమవుతుంది. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ మూడు రెగ్యులేటర్ల కలయిక. కుడి రెగ్యులేటర్ నుండి కుడి బ్రాంచి కాలువ ద్వారా కడప, కర్నూలు జిల్లాలకు నీరు సరఫరా అవుతుంది. ఈ కాలువ 50 కి.మీ. దూరంలోని గోరకల్లు బాలెన్సింగు జలాశయం (పూర్వ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు పేరిట దీనికి నరసింహరాయ జలాశయం అని పేరు పెట్టారు) కు, 112.7 కి.మీ. దూరంలోని అవుకు జలాశయానికి నీటిని చేరుస్తుంది. కృష్ణలో శ్రీశైలం ప్రాజెక్టు వద్ద లభించే అదనపు నీటిని ఈ జలాశయాల్లోకి మళ్ళించే పథకమిది. కర్నూలు, కడప జిల్లాల్లో 1,90,000 ఎకరాలకు నీరందించే ప్రాజెక్టిది.

బనకచర్ల ఎడమ రెగ్యులేట ర్ నుండి తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించిన కాలువ బయలుదేరి వెలుగోడు జలాశయానికి, అక్కడి నుండి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జలాశయానికి, సోమశిల ప్రాజెక్టుకు చేరుతుంది. మధ్య రెగ్యులేటర్ ద్వారా వరద సమయంలో వెల్లువెత్తే నీటిని నిప్పులవాగులోకి వదిలే ఏర్పాటు ఉంది. జాతీయ నదుల అనుసంధానంలో భాగంగా కృష్ణా, పెన్నా నదులను కలిపే ప్రణాళికలో ఈ రెగ్యులేటర్ ద్వారా నిప్పులవాగు, గాలేరు, కుందేరు, పెన్నాలను కలిపే ప్రతిపాదన ఉంది.

శ్రీశైలం ఎడమ కాలువ: తొలి ప్రతిపాదనలను అనుసరించి, ఎడమ కాలువ సొరంగ మార్గం ద్వారా ప్రయాణించి, నల్గొండ జిల్లాలో 3 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చేందుకు 30 టి.ఎం.సి నీటిని సరఫరా చేస్తుంది. అయితే తరువాతి కాలంలో ఈ ప్రతిపాదన వెనక్కుపోయి, దాని స్థానంలో ఎత్తిపోతల పథకం పరిశీలన లోకి వచ్చింది. అదే ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం నుండి నీటిని పంపుచేసి, నల్గొండకు తాగు, సాగునీరు అందించే ప్రాజెక్టు ఇది. భారతదేశపు అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన ఈ ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాలో 2.7 లక్షల ఎకరాలకు సాగునీరు, 212 ఫ్లోరైడు ప్రభావిత ప్రాంతాలకు తాగునీరు అందించే ప్రాజెక్టు ఇది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం నుండి నీటిని పుట్టంగండి వద్ద కొండపైనున్న జలాశయంలోకి నాలుగు పంపుల ద్వారా ఎత్తిపోస్తారు. అక్కడినుండి 10 కి.మీ. దూరంలోని అక్కంపల్లి బాలెన్సింగు జలాశయం లోకి నీరు చేరుతుంది. అయితే ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి 143 కి.మీ. సొరంగం తవ్వి సహజంగా నీటిని పారించే ప్రతిపాదనపై సర్వే జరుగుతున్నది

ముంపు, పునరావాసం.

జలాశయంలో మునిగిపోయే గ్రామాల ప్రజల పునరావాసానికి సంబంధించి, శ్రీశైలం ప్రాజెక్టు ఎంతో వివాదాస్పదమైంది. కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాలలోని 100 గ్రామాలు, 17 శివారు పల్లెలు జలాశయంలో మునిగిపోయాయి. ఆనాటి ప్రభుత్వాలు ముంపు బాధితులను కనీసం మనుసులగానైనా చూడలేదు. ఈ రోజుకు అమాయక రైతులకు కనీస న్యాయం చేయలేదు. మన ప్రభుత్వాలు, మనం హిరోసిమ నాగసాకి లను మాత్రమే గుర్తు పెటుకుంటాం కానీ మన మధ్య జరిగిన మానవ విధ్వంసం అమాయక రైతులకు జరిగిన అన్యాయం మనకు తెలియదు.

### విద్యుత్ ఉత్పత్తి

ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో ప్రారంభ నీటి లభ్యత (ఇన్‌ఫ్లోస్) విద్యుత్ ఉత్పత్తి కోసం ఉపయోగించకుండా కేవలం అధికంగా నీటిని నిల్వ చేస్తున్నారు. మిగిలిన ఖాళీ శ్రీశైలం జలాశయంలో వరద నీరు త్వరగా నింపుతుంది. దానివల్ల అధిక మొత్తంలో వరద నీరు కిందకు పంపుటకు విద్యుత్ వాడే అవసరం లేకుండానే పొంగి అత్యంత దిగువన ఉన్ననాగార్జున సాగర్ ఆనకట్ట జలాశయం చేరుతుంది. నాగార్జున సాగర్ లో విద్యుదుత్పత్తికి వాడుతున్నారు. ఏకరీతి (ఒకే పరిమాణం) గా నీటి విడుదలతో అన్ని విద్యుత్ తయారీ యూనిట్ల ద్వారా పూర్తిగా నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూరించడానికి ప్రయత్నం ఉండాలి.

ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించడం వల్ల ఇక్కడ పైన ఉండే ప్రతి అంశాన్ని ప్రజలు గమనించాలి విద్యుత్ మరియు ముంపు ప్రాంతాలు అన్ని తెలంగాణలో ఉన్నాయి అరుణపూర్ణ ప్రాజెక్టు అనే నాగార్జునసాగర్ విద్యుత్ కాంతులతో వెలిగింది శ్రీశైలం ప్రాజెక్ట్ నేడు మనకు దక్కకుండా వెళ్తుంటే ప్రభుత్వం మొండి చేయి చూపించడం సమంజసం కాదు ప్రభుత్వం పులానా ఆలోచించి ప్రభుత్వం కేంద్రానికి అప్ప చెప్పిన ప్రాజెక్టులను మళ్లీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వమే సాధనం చేసుకోవడం వల్ల ప్రజలకు అటు రాష్ట్రానికి మేలు జరుగుతుందని అనుకుంటున్నాము తక్షణమే రైతులకు నీరు విడుదల చేయడం వల్ల పంటలు ఎండిపోయే స్థితిలో ఉండవు యాసంగికి నీరు వదలని పరిస్థితిలో నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్నాయి ప్రభుత్వం దీనిపై చర్యలు చేపట్టాలి.



- అంబటి తిరుపతి
వెలుతురు
దినపత్రిక స్టేట్ స్టాఫ్ రిపోర్టర్
9949055604.

# హరిత విప్లవ సమయంలో ఆకాశవాణి భూమిక

బహుజన హితాయా -బహుజన సుతాయ అన్నది ఆకాశవాణి ఆశయం. ఇది నెరవేరడానికి విద్య, వైద్య, విజ్ఞాన, వినోద కార్యక్రమాలతో పాటు, వ్యవసాయ కార్యక్రమాలు శ్రోతలకు అందించేందుకు కృషి చేస్తున్నది. భారత దేశానికి వ్యవసాయం వెన్నెముక అని గుర్తించి రేడియో గ్రామీణులకు సమాచారం చేరవేసే ప్రధాన మాధ్యమం కాబట్టి 1966లో అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి భారత రత్న సి.సుబ్రహ్మణ్యం ఆకాశవాణిలో సాగుబడి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నాటి నుంచి వ్యవసాయ కార్యక్రమాలకు తన ప్రసారాల్లో ముఖ్యభాగం కల్పిస్తున్నది. హరిత విప్లవ సమయంలో ఆకాశవాణి భూమిక విస్మరించలేనిది. ఆ సమయంలో ఒక కొత్త వంగడానికి రేడియో రైస్ అని పేరు పెట్టడం విశేషం. 1990 దశకం ప్రారంభం నుంచి స్థానిక రేడియో కేంద్రాలు సైతం వ్యవసాయ కార్యక్రమాలకు పెద్దపీట వేశాయి.

2004 నుంచి ఫిబ్రవరి 15న కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన కేవలం 12 రేడియో కేంద్రాల్లో కిసాన్ వాణి కార్యక్రమాలు ప్రారంభించగా, అందులో ప్రతిభ కలిగినటు వంటి, నిష్ణాతులైనటు వంటి రైతులను గుర్తించి ప్రతి సంవత్సరం వారికి సన్మాన కార్యక్రమాన్ని చేస్తున్నాయి ఆకాశవాణి కేంద్రాలు. నేషన్ టుడే, ఆకాశవాణి కేవలం స్టూడియో కార్యక్రమాలకే పరిమితం కాకుండా గ్రామాలకు కిసాన్ వాణి ప్రతినిధులను పంపించి రైతుల అనుభవాలను, సమస్యలను రికార్డు చేసి రేడియోలో ప్రసారం చేస్తుండడంతో ఆయా జిల్లాల్లో ఉన్నటు వంటి వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు కూడా జిల్లా వ్యాప్తంగా ప్రసారమయ్యేట్టుగా చూస్తున్నాయి. రైతాంగం ఈ కార్యక్రమాలను విని ప్రయోజనం పొందుతూ వ్యవసాయానికే పరిమితం కాకుండా పాడి పరిశ్రమ, పట్టు పరిశ్రమ, పండ్ల తోటలు, కూరగాయల సాగు, మత్స్య పరిశ్రమ తదితర అనుబంధ రంగాలపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నది ఆకాశవాణి.

రైతు సోదరుల అనుభవాలతో పాటు రోజు వాతావరణ శాఖ అందించే వివరాలు, వ్యవసాయ మార్కెట్ వారు తెలియజేసే ధరల వివరాలు, సాగు పాఠాలు ఈ కిసాన్ వాణి కార్యక్రమాల్లో భాగంగా ఉంటాయి. రేడియో కేంద్రం పని చేస్తున్న జిల్లాలోని రైతులు పంటల నుంచి అధిక దిగుబడులు సాధించేందుకు ఆకాశవాణి కేంద్రం వారు ప్రత్యేకంగా రైతుల కోసం ఉదయం వేళ పొలం కబుర్లు, సాయంత్రం వేళ కిసాన్ వాణి, కర్షక లోకం, పాడి పంట, పంట పొలాలు వంటి కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలను విని తన సొంత వ్యవసాయ భూముల్లో అధిక దిగుబడులు సాధించే పంటలను పండిస్తూ, ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కర్షక లోకం శీర్షికన శాస్త్రవేత్తలు ,వ్యవసాయ అధికారులు, పశు సంవర్ధక శాఖకు సంబంధించిన అధికారులు, ఉద్యాన వన శాఖ అధికారులు, ఇంకా వివిధ శాఖలకు సంబంధించిన అధికారుల సలహాలు, సూచనలు, ఇంటర్వ్యూల ద్వారా, వ్యవసాయ క్షేత్రాల పరిశీలన ద్వారా రైతులకు చేరవేస్తూ, రైతులలో అవగాహనను పెంపొందించి అధిక దిగుబడి సాధించే విధంగా కృషి చేస్తున్నాయి. భారత ప్రభుత్వం వ్యవసాయ మంత్రిత్వ శాఖ, సమాచార శాఖల సలహా మేరకు 20 ఏళ్లుగా రేడియో కిసాన్ దినోత్సవం నిర్వహిస్తూ, ఎంపిక చేసిన ఉత్తమ రైతులను ఘనంగా సత్కరిస్తోంది. రేడియో కార్యక్రమాలు క్రమం తప్పకుండా వినడం, పంటల సాగులో సాంప్రదాయ, శాస్త్రీయ పద్ధతులను సమన్వయం చేసుకుంటూ, మెలకువగా వ్యవసాయ విధానం అనుసరించే వారిని గౌరవించడం వీరి ఉద్దేశమైతే, మహిళా రైతులకు సమ ప్రాధాన్యాన్ని ఇవ్వడం మరో ప్రధాన ఆశయం. ఆకాశవాణి ప్రతినిధులు సమర్పించే సమాచారంతో పాటు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు అందించే సమాచారం ప్రాతిపదికగా ఉత్తమ రైతులను ఎంపిక చేస్తున్నారు. ఒక గ్రామంలో ఒకరికి మించి ఉత్తమ రైతులు ఉంటే వారిని తదుపరి సంవత్సరాలలో సత్కరిస్తూ, ప్రతి సంవత్సరం అన్నదాతకు అండగా నిలుస్తూ వారికి అవసరమైన సమాచారాన్ని ప్రసారం చేస్తూనే పంటల్లో అధిక దిగుబడులు వచ్చేలా సహకరిస్తున్నాయి ఆకాశవాణి కేంద్రాలు. అంతేగాక ప్రముఖుల సూచనలు పాటిస్తూ మంచి దిగుబడులు సాధించిన రైతులను గుర్తించి సన్మానిస్తోంది. ఈ విధంగా కిసాన్ వాణి, కర్షక లోకం కార్యక్రమాలు ఫలితాలను ఇస్తున్నాయి. పంటల సాగులో అధిక దిగుబడులు సాధిస్తూనే ఉత్తమ రైతులను సన్మానించి వారికో గుర్తింపు నిస్తూ, వారికి అండగా నిలుస్తుంది ఆకాశవాణి.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్చనపల్లి సూర్యారావు...

**కూకట్‌పల్లి, వెలుతురు:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యరావు లు గురువారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అదేవిధంగా తెలంగాణ శాసనసభ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా నిర్మల్ ఎమ్మెల్యే అలేటి మహేశ్వర్ రెడ్డి నియమితులైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ నుంచి నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా పాల్వాయి హరీష్ బాబు ని కూడ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

## 5మంది పేకాట రాయుళ్ల అరెస్ట్...

### కేసు నమోదు చేసిన మోమిన్ పేట్ ఎస్సై అరవింద్...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేసిన సంఘటన మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ గురువారం జరిగింది.మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్నా పక్కా



సమాచారం మేరకు ఎస్సై అరవింద్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడిలో 5 మందిని అరెస్ట్ చేశామని అన్నారు. వారి వద్ద నుంచి నగదు రూ. 5810 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అరవింద్ తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

## కేశవపల్లితండలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
కేశవపల్లితండలో సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో నవాబ్ పేట్ తహసీల్దార్ జయరాం పాల్గొన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ



సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. ఆయన బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేశవపల్లి తాండ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు శుభాకాక్షలు

**మేడిపల్లి వెలుతురు :**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్బంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. శాలువా కప్పి సత్కరించారు.. పూలమొక్క అందజేసి శుభా కాంక్షలు తెలియజేసారు. ఆయనతో పాటు కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి తదతరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.







# ఘనంగా సేవలాల్ జయంతి వేడుకలు

**మేడిపల్లి, వెలుతురు:**
గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను గురువారం ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మేడిపల్లిలో ఘనంగా నిర్వహించారు.. బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తారా సింగ్ నాయక్ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తుంగతుర్తి రవి హాజరై మాట్లాడారు.. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రయాణించాలని పేర్కొన్నారు. హైందవ ధర్మాన్ని కాపాడడంతో పాటు, గిరిజనుల ఔన్నత్యాన్ని, అభివృద్ధిని పెంపొందించడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాథోడ్, కమిటీ సభ్యులు గూగులోత్ శ్రీనివాస్ నాయక్, నేనావత్ చందులాల్ నాయక్, హర్ల నాయక్, ఉపేందర్ నాయక్, సోమ్లా నాయక్, మరియు జాతి పెద్దలు భూక్య మణిరాం నాయక్, సురేష్ నాయక్, రామకోటి నాయక్, జుమీలాల్ నాయక్ గూగులోత్ అరుణ బాయ్, సంధ్య రాథోడ్ అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

# బంజారా జాతికి సేవాలాల్ చేసిన సేవలు చిరస్మరణీయం..

### బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్

**ఆల్విన్ కాలనీ, వెలుతురు:**
సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పిజేఆర్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు కాలనీ నాయకులు యాదగిరి ఆహ్వానం మేరకు బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ హాజరై సేవలాల్ చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. అనంతరం కుమార్ యాదవ్ సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త లంబాడీల ఐక్యత కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి అన్నారు. బంజారాల ఆరాధ్య దైవము, అహింసా మార్గాన్ని ఎంచుకొని బంజారా జాతిని సన్మార్గంలో నడిపించిన మహానుభావుడు అన్నారు.




మతమార్పిడులను అరికట్టి క్షేత్ర ధర్మాన్ని కాపాడిన ధర్మ యోగి సంత్ సేవలాల్ మహారాజు అని అన్నారు అందుకే అతను చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఆచరణలో పెట్టే విధంగా ఉండాలని అన్నారు. బంజారా జాతికి సేవలాల్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బంజారా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# నూతనంగా ప్రారంభమైన భగవత్ మీడియా యూట్యూబ్ ఛానల్

### ముఖ్య అతిథిగా విచ్చేసిన పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**మేడిపల్లి వెలుతురు:**
మేడిపల్లి లోని కెనరా నగర్ లో రమేష్ బాబు నూతనంగా భగవత్ మీడియా యూట్యూబ్ ఛానల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చానల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా చూపించి ప్రజల పక్షాన పోరాడి ప్రజల కోసమే ఛానల్ నడిపించాలని రమేష్ బాబుని కోరారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ఛానల్ దినదిన అభివృద్ధిగా ఎదగాలని ప్రజల పక్షాన పోరాడే ఛానల్‌గా పేరుగాంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల ప్రతినిధులు పాల్గొన్నారు. బావత్ మీడియా యజమాని రమేష్ బాబు పత్రికా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది.



## కూకట్ పల్లి ఏసిపిగా నూతన భాద్యతలు స్వీకరించిన శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా కలిసిన సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్‌పల్లి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస రావు ని గురువారం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ తదితరులు ఉన్నారు.



## కూకట్‌పల్లి ఏసిపిగా నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావుని కలిసిన చిరుమర్తి రాజు..

**కూకట్‌పల్లి వెలుతురు:**
కూకట్‌పల్లి అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావ్‌ని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఉన్నతాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

**ఉప్పల్, వెలుతురు:** ఉప్పల్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కి బదిలీపై వచ్చిన నూతన సీఐ బిక్కీ ఓంకార్ గురువారం మల్కాజ్‌గిరి జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారిని మర్యాద పూర్వ కంగా కలిశారు.. ఈ సందర్భంగా జిల్లా ఉన్నాధికారికి పూలమొక్కను అందజేశారు. అనంతరం ఎక్సైజ్ అధికారి ఆయనకి అభినందనలు తెలియజేశారు.. వృత్తి పట్ల అంకిభావంతో వ్యవహరించాలి అని సూచిచారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావుని కలసిన ఏకాంత్ గౌడ్

**కూకట్‌పల్లి, వెలుతురు:** కూకట్ పల్లి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రావుని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్ తోపాటు



వివేకానంద నగర్ డివిజన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

## రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన రేణుక చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ లను టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ శాసన సభలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపా దాస్



మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చేతుల మీదుగా గురువారం రాజ్యసభ అభ్యర్థులుగా రేణుక చౌదరి , అనిల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు.

## పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులకు సన్మానం

### వెల్లంకి గ్రామానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**వెలుతురు న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యులకు భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విశిష్ట సేవలను గుర్తించి. డా. కూరెళ్ళ విఠలాచార్యులుకు పద్మశ్రీ పురస్కారం లభించింది ఈ సందర్భంగా నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. కూరేళ్ళ విఠలా చార్యులుని తన స్వగృహంలో సన్మానించడం జరిగింది.





## మహిళలు ఫ్లవర్ బొకే తయారీలో ఆర్థిక అభివృద్ధి సాధించాలి...

### - మార్కెట్లో ఫ్లవర్ బొకేలకు మంచి డిమాండ్ ఉందన్న నాబార్డ్ ఏజీఎం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జయప్రకాష్...

**వెలుతురు, గన్నేరువరం :**
ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఫ్లవర్ బొకే తయారీతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నాబార్డ్ ఏజీఎం అసి స్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్.జయప్రకాష్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని జంగాపల్లి గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వశక్తి మహిళలకు ఫ్లవర్ బొకే తయారీపైన ఎంఈడిపి శిక్షణ కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరైన నాబార్డ్ ఏజీఎం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రస్తుత మార్కెట్లో ఫ్లవర్ బొకే మేకింగ్ కు ఈ బొకే రకాలు డిమాండ్ ఉందన్నారు. ఫేర్వెల్ ఫంక్షన్స్,బర్త్డే ఫంక్షన్, మ్యారేజ్ ఫంక్షన్స్ ఈ ఫంక్షన్స్‌తో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్ కూడా చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. బంచ్ బొకే, హ్యాండ్ బొకే,బాస్కెట్ బొకే, చాక్లెట్ బొకే, టేబుల్ బొకే స్, వాల్ బొకేస్, ట్రైప్స్ ఆఫ్ వెనిస్ ఫ్లవర్ జడ మొదలగు వాటిని ఈ



15రోజుల శిక్షణ కార్యక్రమంలో 30మంది స్వశక్తి మహిళలకు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ అనంతరం వారికి 750రూపాయల స్టడీ పాయింట్ తో పాటు సర్టిఫికెట్స్ కూడా అందజేయడం జరుగుతుందని, మంచి ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, మాస్టర్ ట్రేట్కనర్ షకీల్, మనిషా, అనూష, ఫ్యాక్స్ డైరెక్టర్ గంప వెంకన్న, పంచాయతీ కార్యదర్శి తో పాటు దాదాపు 30మంది స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ఏఐసిసి ఓబిసి జాతీయ కోఆర్డినేటర్‌గా రుద్ర సంతోష్ కుమార్

### ఉత్తర్వులు జారీచేసిన ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ కెసి వేణుగోపాల్

**కరీంనగర్, వెలుతురు ఫిబ్రవరి 15:**
అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) గురువారం జారీచేసిన జాతీయ ఓబీసీ కార్యవర్గంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీ రుద్ర సంతోష్ కుమార్ గారికి అవకాశం కల్పించారు. గతంలో ఢిల్లీ స్థాయిలో జరిగిన 18 రాష్ట్రాల జాతీయ సదస్సులో రుద్ర సంతోష్ కుమార్ ఇచ్చిన ప్రెజెంటేషన్ కు, పని తీరుకు మెచ్చిన ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసిసి కోఆర్డినేటర్ శ్రీ కొప్పుల రాజు గారు %ఢ% ఏఐసిసి ఆర్గనైజషన్ సెక్రటరీ శ్రీ కేసి వేణుగోపాల్ గారు ఈ అవకాశం కల్పించారు అని సమాచారం. రుద్ర సంతోష్ కుమార్ గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐసిసి వార్ రూమ్ తెలంగాణ నుండి ఇంచార్జి గా వ్యవహరించారు.

### కరీంనగర్ లోకసభ నియోజకవర్గ టికెట్‌పై ఆశ..

రుద్ర సంతోష్ కుమార్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్నారు. వారికి ఈ అవకాశం రావడంతో ఎన్నికల దృష్ట్యా ఒక్కసారిగా జిల్లాలో పరిణామాలు మళ్ళీ వేడెక్కాయి. బిసిలకు హక్కుల కోసం, బిసి గణన కోసం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ గారు, అంకితభావంతో పనిచేసే యువతకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వడం శు భపరిణామంగా వారి అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిసి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







## దేశ్ పాండే పౌండేషన్ అధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పరీక్షలో నర్మెట్ట ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయం

**నంగునూర్ మండలం, వెలుతురు, ఫిబ్రవరి15:**
నర్మెట్ట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో దేశ్ పాండే పౌండేషన్ అధ్వర్యంలో "స్కిల్ ఇన్ విలేజ్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల రోజులుగా విద్యార్థులను జూనియర్ మరియు సీనియర్ విభాగాలు జరిగిన పోటీ పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పరీక్షలో నర్మెట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులు జూనియర్ లెవెల్‌లో ప్రథమ ద్వితయశ్రేణి విజయం సాధించడం జరిగింది .

అందులో భాగంగా పాఠశాల విద్యార్థులను మరియు యంఇఓ దేశిరెడ్డిని సన్మనించడం జరిగినది. అనంతరం ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ వారి సేవలను ప్రతి విద్యార్థి వినియోగించుకోవాలని సెంటర్ టీచర్లు శిల్ప చంద్రకళ ను సంతోష్ అనుపమ టీచర్ యాదగిరి లను అభినందించడం జరిగింది.





## నర్మేట కస్తూర్బా బాలికల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**నంగునూర్ మండలం, వెలుతురు ఫిబ్రవరి15:**
సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మేట గ్రామంలోని కస్తూర్బా గాంధీ హాస్టల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన యంఇఓ దేసిరెడ్డి మరియు సురభి హాస్పిటల్ పిఆర్ఓ పరుశరాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్నటువంటి వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు అలాగె హాస్పటల్లో గల వైద్య సేవలను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ మరియు సురభి హాస్పిటల్ మర్కెటింగ్ ఇంచార్జీ చరణ్ డి రాజు లు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు 213 పై చిలుకు ప్రజలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్త పరీక్షలు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హాస్పిటల్ కి రెఫెర్ చేయడం జరిగింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, స్త్రీల వైద్య నిపుణులు, కంటి సంబంధిత వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు.
సుమారు 15 మంది సీనియర్ డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్ మార్కెటింగ్ మరియు సపోర్టింగ్ స్టాఫ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదు..?

## ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..?

## సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..? అని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. కేసీఆర్ అహంభావం, అవినీతి వల్లే.. ఉద్యమ పార్టీకి కూడా ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అనడమెంటి కేసీఆర్ అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేశావా.. చెపరాసి నౌకరీ చేశావా? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి ఎన్నికైన శాసనసభ్యులు శాశ్వతంగా రామని బైకాట్ చేయడమెంటి అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఎందుకు పోటీ చేశారు.. ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజా సంపాదనను పందికొక్కులా తింటూ అసెంబ్లీకి పోవడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీ నుంచి గెంటివేసిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. తెలంగాణ భాజపా బాగా తెలివైనది.. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై సిబిఐకి అప్పగించాలని కోరుతుందన్నారు. సీబీఐకి కేసు అప్పగించి మ్యానేజ్ చెయ్యాలి అనుకుంటుందన్నారు. తెలంగాణ బిజెపి కేసీఆర్ ను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు.వేల కోట్ల అవినీతికి కేసీఆర్ బాధ్యుడు..కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మొన్నటి దాకా భారాస వ్యక్తే ముఖ్యమంత్రిగా ఉన్నారు.. అవినీతి చేసింది బీఆర్ఎస్ నేతలే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చేస్తామని హరీష్ రావు అనడం సిగ్గు చేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కావాలని బీఆర్ఎస్ తపన పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తలకాయ లేకుండా




మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రెండు నెలలు కాకముందే ప్రభుత్వంపై విమర్శలు చేయడం బీఆర్ఎస్ పతనానికి పరాకాష్ట అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నామని, ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి ఎలక్ట్రోలు బాండ్ల రూపంలో నల్ల డబ్బు చేరుతుందన్నారు. ఈ దేశంలో బీజేపీకి, కాంగ్రెస్ పార్టీ లేకే ఎలక్ట్రోడ్లో బాండ్ల రూపంలో ఎక్కువ మొత్తంలో చేరిందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను విస్మరించడంతో రైతులు ఆందోళన చేపట్టారన్నారు. దేవులను ఒక వైపు పూజిస్తూ..మరో వైపు రైతులను చితకబాదుతున్నారని మండిపడ్డారు. మోదీకి ఏ దేవుడైన రైతులను చితక బాదమని చెప్పారా? అని ప్రశ్నించారు.పురాతనమైన దేవాలయాలను, మసీదులను మోదీ తొవ్విస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ పునాదులను తవ్వే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు గోతులు తొవ్వడమే అవుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉంటే .. ఎందుకు ఇతర పార్టీల ప్రభుత్వాలను కూలదొస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి జగన్ బానిస కాబట్టి ఆ ప్రభుత్వం జోలికి పోలేదన్నారు. కోడికత్తి పేరుతో జగన్ నాటకాలు అడార ఆరోపించారు. భారత దేశం చరిత్రలో బెయిల్ పై సుధీర్ఘకాలంగా బయట ఉన్న వ్యక్తి జగన్ అన్నారు. 17ఏ కేసు పెండింగ్ లో ఉంది కాబట్టి చంద్రబాబు కేంద్రానికి దాసోహం అంటున్నారని తెలిపారు. టిడిపి,వైసిపి రెండు పార్టీలు కేంద్రంలో భాజపాకు మద్దతు ఇస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మాత్రం కొట్లాడుకుంటూ పరోక్షంగా సహకరించుకుంటున్నాయని తెలిపారు. విభజన హామీలను ఒక్కటి కూడా కేంద్రం అమలు చేయలేదన్నారు. జగన్, చంద్రబాబు తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని బిజెపి తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

# ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జర్మనీ

## జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ

## 1.9 శాతం జపాన్ ఆర్థిక వ్యవస్థ జీడీపీ వృద్ధి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** జపాన్‌ను వెనక్కి నెట్టిన జర్మనీ.. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత 14 ఏళ్లుగా మూడో స్థానంలో ఉన్న జపాన్..నాలుగో స్థానానికి పడిపోయింది. ఆర్థిక మాంద్యం ప్రభావానికి లోనవుతున్న జపాన్‌ను వెనక్కి నెట్టి జర్మనీ మూడో స్థానంలో నిలిచింది. తాజా గణాంకాల మేరకు గత సంవత్సరం జపాన్ ఆర్థిక వ్యవస్థ 1.9 శాతం జీడీపీ వృద్ధిని నమోదు చేసుకుంది. గత ఏడాది జపాన్ 4.2 ట్రిలియన్ డాలర్ల వాస్తవిక జీడీపీ నమోదు చేసుకోగా.. జర్మనీ 4.4 ట్రినియన్ డాలర్లు నమోదు చేసుకుంది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరగడం, పిల్లల సంఖ్య తగ్గడం జపాన్ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా జపాన్ పోటీతత్వాన్ని, ఉత్పాదకతను కోల్పోతోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. డాలర్‌తో పోలిస్తే యెన్ విలువ పతనం కావడంతో జపాన్ ఆర్థిక పరిస్థితి బలహీనపడింది. డాలర్‌తో పోలిస్తే జపాన్ కరెన్సీ 2022లో దాదాపు 20 శాతం క్షీణించగా, 2023లో ఏడు శాతం పడిపోయింది. ఒకప్పుడు అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఛాలెంజ్ చేసిన జపాన్.. ఇప్పుడు క్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోంది. 1990ల నుంచి జపాన్ ఆర్థిక వ్యవస్థ జోరు తగ్గింది. 2010 నాటి వరకు జపాన్ ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చలామణి అయ్యేది. అయితే ఆ



దేశాన్ని చైనా వెనక్కి నెట్టి.. రెండో స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు చైనా ఆర్థిక వ్యవస్థ పరిణామం జపాన్ కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది. ఇప్పుడు జపాన్ మరో స్థానాన్ని కోల్పోయి.. జర్మనీ కంటే దిగువన నాలుగో స్థానానికి పరిమితం అయ్యింది. యూరఫ్ దేశాల్లో జర్మనీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. అయితే జర్మనీ ఆర్థిక పరిస్థితి కూడా ప్రస్తుతం కొన్ని ఆటుపోట్లను ఎదుర్కొంటోంది.జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలు నేలచూపులు చూస్తుండగా.. భారత్ ఆర్థిక వ్యవస్థ పైపైకి దూసుకుపోతోంది. కొన్నేళ్లలో జర్మనీ, జపాన్‌లను భారత్ వెనక్కే నెట్టి.. మూడో స్థానానికి ఎగబాకే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్‌ల తర్వాత ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. జర్మనీలో ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకుంది. ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతుండటంతో ఆర్థిక వృద్ధి నిలిచిపోయింది. జపాన్, జర్మనీ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. సహజ వనరులు తగ్గుతున్నాయి. ఆ రెండు దేశాలు కార్ల ఎగుమతిలో కఠినమైన పోటీని ఎదుర్కొంటున్నారు. %×వీఖీ% డేటా ప్రకారం, భారతదేశం 2026లో జపాన్‌ను, 2027లో జర్మనీని అధిగమించగలదని అంచనా. కానీ జపాన్ , జర్మనీల్లో నెలకొన్న ప్రతికూల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా భారత్ త్వరలోనే ఈ దేశాలను అధిగమించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫోర్బ్స్ ప్రకారం, అమెరికా ప్రస్తుతం 27.974 ట్రిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. 18.566 ట్రిల్లియన్ డాలర్లతో చైనా రెండో స్థానంలో నిలుస్తోంది. 4.730 ట్రిల్లియన్ డాలర్లతో జర్మనీ మూడో స్థానంలో, 4.291 ట్రిల్లియన్ డాలర్లతో జపాన్ నాలుగో స్థానంలో ఉన్నాయి. భారతదేశం 4.112 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది.

# ముగిసిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** రాజ్యసభ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. .. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.. అయితే, ఏపీలోని రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి.. మూడు సీట్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి ముగ్గురు నామినేషన్ల దాఖలు చేశారు.. రెండు సెట్ల నామినేషన్ల దాఖలు చేశారు వైసీపీ రాజ్యసభ అభ్యర్థులు వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, గొల్ల బాబూరావు.. అయితే, రాజ్యసభ రేసుకు దూరంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ సారి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని నేతలకు క్లారిటీ ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. దీంతో, వైసీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.. ఏకగ్రీవం లాంఛనమే కాగా.. నామినేషన్ల పరిశీలన ,ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత వైసీపీ ముగ్గురు అభ్యర్థులు ఎన్నిక అయినట్టు ఈసీ అధికారికంగా ప్రకటించనుంది.కాగా.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యంగా బరిలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించుకుంది తెలుగుదేశం పార్టీ.. దీంతో, రాజ్యసభ ఎన్నికల పోటీ విషయంలో టీడీపీ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనే చర్చ జోరుగా సాగింది.. వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలతో పాటు.. సీట్లు దక్కని సిట్టింగులు, మరికొందరు ఎమ్మెల్యేలు వైసీపీపై అసంతృప్తితో ఉన్నారని.. ఇది క్యాష్ చేసుకోవడానికి టీడీపీ తన అభ్యర్థిని పోటీకి దింపుతుందనే ప్రచారం సాగింది. కానీ, బలం లేకపోవడంతో బరిలో దిగకూడదని నిర్ణయించుకుంది టీడీపీ.. పార్టీ సీనియర్ల సమావేశంలో స్వయంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడే ఈ విషయాన్ని ప్రకటించారు.. ఇక, రేసు నుంచి టీడీపీ తప్పుకోవడంతో మూడు సీట్లు వైసీపీ ఖాతాలోకి



వెళ్లడం ఖాయమైపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ తరఫున రాజ్యసభ ఎన్నికల్లో రేణుకా చౌదరి, అనిల్ కుమార్ యాదవ్ పేర్లను పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకున్నట్లు జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం ప్రకారం రెండు రాజ్యసభ సీట్లు దక్కనున్నాయి. రాష్ట్రం నుంచి రాజ్యసభ సీటు ఆశిస్తోన్న నాయకులు చాలా మంది ఉన్నప్పటికీ.. అన్ని కోణాల్లో కసరత్తు చేసిన తరువాత ఈ ఇద్దరికి అవకాశం కల్పించినట్టు పీసీసీ చెబుతోంది. రానున్న లోక్‌సభ ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకుని వీరిని ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# చాపకింద నీరులాగా విస్తరిస్తున్న డ్రగ్స్


## యువతలో పెరిగిన మాదకద్రవ్య వినియోగం

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** డ్రగ్స్.. ఈ మాట వింటే భయం పుడుతోంది. హైదరాబాద్ మహా నగరాన్ని పట్టి పీడిస్తున్న అంశాల్లో ఒకటి. పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా.. చాప కింద నీరులాగా విస్తరిస్తూ.. విస్తుపోయేలా చేస్తోంది. యువతలో మాదకద్రవ్య వినియోగం పెరిగిపోవడమే కాదు. ఇప్పుడదీ మైనర్‌ల వద్దకు సైతం చేరి ఆందోళన కలిగిస్తోంది. విశ్వనగరం రోజు రోజుకు డ్రగ్ మాఫియా వింత పుంతలు తొక్కుతోంది. ఎవరికీ డౌట్ రాకుండా ఫుడ్ సప్లయ్ తరహాలో డ్రగ్ డోర్ డెలవరీ చేసే స్థాయికి ఎదిగింది. హైదరాబాద్ మహా నగరంలో 2023 జూన్ 01 నుంచి డిసెంబర్31 వరకు కేవలం గంజాయికి సంబంధించి 30 కేసుల్లో 84 మంది అరెస్ట్ అయ్యారు. అందులో భాగంగా దాదాపుగా 4కోట్ల 13 లక్షలు విలువచేసే 19,035 కిలోల నిషేధ గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి మొత్తంగా 182 మందిని అరెస్ట్ చేసినట్లు ఎన్‌సీఆర్‌బీ నివేదిక స్పష్టం చేస్తోంది. మరి వీటికి కారణం ఏంటి.? ఎందుకు అంటే మాత్రం పలు కారణాలు కనిపిస్తున్నాయి.

పెంపకంలో లోపాలు, ఒత్తిడి వల్ల మైనర్లు కూడా సిగరెట్లు సహా మాదక ద్రవ్యాల వినియోగానికి పాల్పడుతున్నారని మానసిక నిపుణులు అంటున్నారు. మాదక ద్రవ్యాలు, ఈ-సిగరేట్ వినియోగానికి సంబంధించి 2021తో పోలిస్తే 900 కేసులు పెరిగి, 2022లో 2,498 కేసులు మైనర్లపై నమోదయ్యాయని అధికారులు చెబుతున్నారు. అది 2023లో 28 శాతం పెరిగినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దాంతో పాటుగా టీఎస్ న్యాబ్ నగరంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాల గురించి 28 అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. అందులో దాదాపుగా 8,100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 203



కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. మరోవైపు డ్రగ్స్ వినియోగదారుల్లో 536 మందిని రీ హాబిటేషన్ సెంటర్లకు పంపించినట్లుగా అధికారులు వెల్లడించారు. అయితే వీటి వాడకం వల్ల మెదడు చురుకుదనం తగ్గడం, శారీరకంగా క్షీణించిపోవడం, ప్రాణాంతకానికి సైతం దారితీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంజాయితో పాటు 2023 చివరి ఆరునెలల్లో హాష్ అయిల్ వినియోగం కూడా జరిగింది. 3 కేసులు నమోదైనట్లు తెలిపింది. వీటన్నింటికి ప్రత్యామ్నాయం అంటే తల్లిదండ్రులు నిత్యం పిల్లల కదలికలపై దృష్టి సారించడం, మాదకద్రవ్యాల వల్ల కలిగే పర్యవసానాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులు చెబుతున్నారు. సమాన వయసు కంటే ఎక్కువ తల్లిదండ్రులతో ఇలాంటి విషయాలు పంచుకోవాలని మైనర్లకు సూచిస్తున్నారు అధికారులు.



# మారుతున్న సిటీ బస్సుల సీటింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15(వెలుతురు):** మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఒకప్పుడు రోజుకు 11లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు 18-20లక్షల వరకూ పెరిగారు. ఉదయం, సాయంత్రం కార్యాలయాలు, కళాశాలల సమయంలో సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. సోమ, బుధవారం మరింత రద్దీగా మారిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో బస్సు నిండా సీట్లుంటే ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉండడం లేదని ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ భావించింది. కొన్ని సీట్లు తొలగిస్తే మరింత మందికి చోటు దొరికే అవకాశం ఉంటుంది. బస్సు మధ్యలో ఉన్న ఆరు సీట్లు తొలగించి.. అదేస్థానంలో ఇరువైపులా మెట్రో రైలు మాదిరి సీటింగ్ వ్యవస్థ ఏర్పాటుచేస్తే మధ్యలో ఎక్కువ మంది ప్రయాణించడానికి వెసులుబాటుగా ఉంటుందని ఆర్టీసీ యోచించింది. ప్రయోగాత్మకంగా కొన్ని మార్గాల్లోని బస్సుల సీటింగ్ మార్చింది.

ఇక్కట్లు తగ్గించేందుకు.. సిటీ బస్సుల్లో ప్రస్తుతం 44 సీట్లున్నాయి. 63 మంది ప్రయాణిస్తే 100శాతం ఆక్యుపెన్సీగా ఆర్టీసీ భావిస్తోంది. మహాలక్ష్మి అమలైనప్పటి నుంచి మహిళా ప్రయాణికులు రెండింతలయ్యారు. ఈ పరిస్థితుల్లో బస్సు ఎక్కడం, దిగడం గగనంగా మారుతోంది. కండక్టర్ టికెట్లు జారీ చేయడమూ ఇబ్బందిగా మారింది. ఏ ఒక్కరికి జీరో టిక్కెట్ జారీ చేయకపోయినా.. వారిపై చర్యలుంటున్నాయి. ఈ సమస్యలకు పరిష్కారం సీటింగ్ వ్యవస్థను మార్చడమే అని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

# గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత

**యాదాద్రి, ఫిబ్రవరి 15(వెలుతురు):** పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8న న్యాయనిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో ఆపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు ఆపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5



మీటర్ల దూరం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు.

360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు. క్రాంతి 60 సెకన్లలో తన ముక్కు లోపలికి నాలుగు అంగుళాల 22 ఇనుప మేకులను రక్తపు చుక్క రాకుండా సుత్తితో కొట్టి లోపలికి దించుకొని రికార్డు సృష్టించారు. 'గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలన్న తపన నాకు ఎప్పటి నుంచో ఉంది.' అని క్రాంతి తెలిపారు.

# హత్య చేసి యూట్యూబ్‌లో చూసి తప్పించుకునే ప్లాన్..?

**వరంగల్, ఫిబ్రవరి 15(వెలుతురు):** రెండు నెలల కిందట కాజీపేట రహమత్‌నగర్‌లో జరిగిన వృద్ధురాలు కన్నె విజయ (68) హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించినట్లు తెలిసింది. హత్య కేసు నిందితులను గుర్తించినట్లు సమాచారం. స్థానికంగా నివాసం ఉంటున్న మహిళనే కన్నె విజయను హత్య చేసి, ఆధారాలు లభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. యూట్యూబ్‌లో చూసి ఆధారాలు లభించకుండా చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. నిందితురాలి ఇంట్లో గుర్తించిన రక్తపు మరకల ఆధారంగా పోలీసులు కేసు ఛేదించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గతేడాది డిసెంబరు 15న



రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు సవాల్‌గా మారింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి విజయ కుటుంబ సభ్యులను, కాలనీవాసులను, వలస కూలీలను విచారించారు.

సుమారు కాల్ డేటా ద్వారా 60 వేల ఫోన్ కాల్స్‌ను పరిశీలించినా ఒక్క ఆధారం లభించలేదు. చివరికి హతురాలి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లో లభించిన రక్తపు మరకల ఆధారంగా విచారణ చేసి, ఆమెనే హత్య చేసినట్లు గుర్తించారని తెలిసింది. కన్నె విజయ కుటుంబ సభ్యురాలిపై సమీపంలో నివాసం ఉంటున్న మహిళ నిందలు వేయడంతో గొడవలు జరిగాయి. ఆమెతో పాటు మరో ఇద్దరితో విజయ ఘర్షణ పడ్డారు. మరుసటి రోజే విజయ హత్యకు గురయ్యారు. నిందలు వేసిన మహిళ తన ఇంట్లోనే విజయను తీవ్రంగా కొట్టి చంపి, ఆధారాలు లభించకుండా మృతదేహాన్ని నీళ్లతో కడిగి హతురాలి ఇంటి ముందు పడేసి కుటుంబ సభ్యులపై అనుమానం వచ్చేలా చేసినట్లు సమాచారం.

# వీసా, మాస్టర్ కార్డ్స్‌కు ఎదురుదెబ్బ!

## లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** నిబంధనలు పాటించి బ్యాంకులు, ఆన్‌లైన్ పేమెంట్ సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝులిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించినందుకు చర్యలు చేపడుతోంది. వాటి లావాదేవీలపై ఆంక్షలు విధిస్తోంది. ఇటీవల పేటీఎంపై ఆంక్షలు విధించగా, ఇప్పుడు మరో చెల్లింపుల సంస్థలకు షాకిచ్చింది. Paytmపై చర్య తర్వాత కార్డ్ చెల్లింపు గేట్‌వేలు వీసా, మాస్టర్ కార్డ్, అమెక్స్, డైనర్‌లకు రిజర్వ్ బ్యాంక్ పెద్ద దెబ్బ వేసింది. కమర్షియల్ కార్డులను ఉపయోగించి విక్రేతలకు చెల్లింపులు చేయడాన్ని ఆర్‌బిఐ ఇటీవల నిషేధించింది. అయితే రిజర్వ్ బ్యాంక్ ఈ నిషేధం ఎందుకు విధించిందనే దానిపై స్పష్టమైన సమాచారం రాలేదు. మీడియా నివేదికల ప్రకారం.. కేవైసీ లేని వ్యాపారులకు ఈ కంపెనీల కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ గుర్తించింది. అయితే ఇప్పటికీ కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెద్ద లావాదేవీల్లో మోసం, మనీలాండరింగ్ జరిగినట్లు ఆర్బీఐ అనుమానిస్తోంది. ఇలాంటి ఆరోపణల కారణంగా పేటీఎంపై కూడా బ్యాంక్ చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. మార్చి 1 నుంచి పేటీఎం బ్యాంకు లావాదేవీలు నిలిచిపోతాయి. ప్రస్తుతం యూపీఐ చెల్లింపు ప్లాట్‌ఫారమ్ ఈడీ విచారణను ఎదుర్కొంటోంది. కేవైసీని అనుసరించని చిన్న వ్యాపారులు చేసే లావాదేవీలపై ఆర్బీఐ చర్యలు చేపడుతోంది. దీని




తరువాత, కొన్ని ఫిన్‌టెక్‌లు అటువంటి లావాదేవీలను నిలిపివేయడం గురించి ఆలోచించవలసి ఉంటుంది. వాస్తవానికి, Cred, Paytm, NoBroker వంటి యాప్‌లు కస్టమర్‌లు కార్డ్ ద్వారా ఛార్జీని చెల్లించడానికి అనుమతిస్తాయి. సాధారణంగా వ్యాపారాలు నెట్ బ్యాంకింగ్ లేదా RTGS వంటి ఆర్బీఐ నుండి బల్క్ బదిలీ ద్వారా చెల్లింపులు చేస్తాయి. కార్డ్‌ల ద్వారా వ్యాపార విక్రేతలకు చెల్లింపులు చేసే ప్రక్రియను అభివృద్ధి చేసిన ఫిన్‌టెక్, కార్డ్ నెట్‌వర్క్‌లు తప్ప ఈ రంగంలో కార్డ్ చెల్లింపులు సాధారణంగా ఉపయోగించడం ఉండదు.

ఫిన్‌టెక్ విక్రేతలు, ఎన్‌క్యాష్, పేమేట్ వంటి సరఫరాదారులు చెల్లింపు వంటి వ్యాపార అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెల్లింపు సౌకర్యాలను అందిస్తారు.

# హెూం గార్డు కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి

## కేసీఆర్‌ను డిమాండ్ చేసిన మంత్రి కోమటి రెడ్డి

**నల్గొండ,ఫిబ్రవరి14(వెలుతురు):** బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి స్పందించారు. "అసెంబ్లీలో చెప్పాల్సిన విషయాలను.. సభకు రాకుండా దుమ్మాలు కొట్టి.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి.. బహిరంగ సభలు పెట్టి అమాయకుల ప్రాణాలు తీయడం మానుకోవాలని" మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హితవు పలికారు. సభకు రావాలని ప్రతిరోజు ఆహ్వానాలు పంపినా.. కేసీఆర్ వైపు నుంచి స్పందనం లేకపోవడం ఆయన దొరతనానికి నిదర్శనమని మంత్రి కోమటరెడ్డి అన్నారు. కేసీఆర్ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన సమయంలో వారే గట్టిగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత భారీగా తొమ్మిది వందల కోట్ల పార్టీ ఫండ్ కలిగిన పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. నల్గొండ వద్ద ఎమ్మెల్యే లాస్యా నందితా కారు క్రింద పడి చనిపోయిన హెూంగార్డు నవ కిషోర్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అసందర్భంగా, అవసరం లేకున్నా.. వందల కోట్లు ఖర్చుపెట్టి 30వేల మందితో సభ ఏర్పాటు చేశారన్నారు. అబద్ధాలు, అసత్యాలు చెప్పి ప్రజలను ఆగం చేయాలని చూస్తున్నారు. ఇలా కుట్రలు చేయడం కేసీఆర్?కు తగదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్



అయ్యారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని వందలాది కార్లతో ర్యాలీలు పెట్టి ఓ నిరుపేద హెూగాంర్డు ప్రాణం తీయడం ఎంత వరకు సబబని నిలదీశారు. చనిపోయిన హెూంగార్డుకు వ్యక్తిగతంగా రెండు లక్షల ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి.. ప్రభుత్వం తరపున ఆయన భార్యకు ఉద్యోగం, వారి పిల్లల చదువులు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీ.ఓ.నెం. 46 పెట్టి నల్గొండ యువత పొట్టగొట్టిన కేసీఆర్.. సభ పెట్టి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కేసీఆర్ అండ్ కో తమ స్వార్ధ రాజకీయాలకు అమాయకులను బలితీసుకోవడం మానుకొని.. హెూంగార్డు కుటుంబానికి తక్షణం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# భూమి, నీటిని తల్లితో పోలుస్తాం..

## తెలంగాణ చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నయ్..?

## ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారు

## మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో రాచరికపు ఆనవాళ్లు ఏమున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. శాసన మండలిలో గురువారం తెలంగాణ అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై గురువారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకతీయ తోరణంలో ఏం రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. భూమి, నీటిని తల్లితో పోలుస్తాం.. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో ఓ ప్రొఫెసర్ తెలంగాణ తల్లి ప్రతిమను రూపొందించారని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే ఓ సామాజికవర్గ దొరసాని గుర్తుకు వస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పడం సమంజసం కాదన్నారు. మంత్రి శ్రీధర్ సమాధానమిస్తూ కాకతీయ తోరణం, తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను గౌరవిస్తామన్నారు. కాకతీయులు, మొగల్ సామ్రాజ్యంలో మంచి, చెడు రెండు జరిగాయని.. చెడు మరోసారి జరుగకుండా చూస్తామన్నారు. ప్రభుత్వమే విగ్రహం తయారు చేయదని.. అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సింగిల్‌గా నిర్ణయం తీసుకోమన్నారు. విగ్రహం, చిహ్నం తయారీలో బీఆర్ఎస్ నేతల సలహాలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. కాకతీయ రాజులు తెలంగాణ సమాజానికి ఎంతో మంచి పనులు చేశారు. నిజాం రాజులు హైదరాబాద్ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని దేశపతి శ్రీనివాస్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలపై గౌరవం ఉందని దేశపతి అన్నారు. జాతీయ నాయకుల పేర్లు అనేక వాటికీ పెట్టుకున్నామని.. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్‌కి పెట్టుకున్నామని.. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాల్సిన చోట రాజీవ్ విగ్రహం పెట్టడం సరికాదన్నారు. మాకు రాజీవ్ గాంధీ పట్ల మాకు గౌరవం ఉంది. దేశం కోసం అయినా చేసిన సేవలు పట్ల సదాభిప్రాయం ఉందని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు.

# జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో హిందువుల పూజలపై తీర్పు రిజర్వు

**అలహాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** జ్ఞానవాపి మసీదు వివాదంలో అలహాబాద్ హైకోర్టు తన తీర్పు రిజర్వ్ చేసింది. ఇటీవల జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో సెల్లార్‌లో హిందువులు పూజలు చేసుకునేందుకు వారణాసి జిల్లా కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే, వారణాసి కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ని ఈ రోజు జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ విచారించారు. కోర్టు తన ఉత్తర్వులను రిజర్వ్ చేశారని కమిటీ తరుపున వాదిస్తున్న ఎస్ఎఫ్ఏ నఖ్వీ తెలిపారు. కేసు విచారణ పూర్తైందని, కోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసిందని నఖ్వీ వెల్లడించారు. వారణాసి జిల్లా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్‌ని విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ ఫిబ్రవరి 2న హైకోర్టును ఆశ్రయించింది. అంతకుముందు జనవరి 31న మసీదు ప్రాంగణంలోని సెల్లార్‌లో పూజలు నిర్వహించుకోవచ్చని వారణాసి కోర్టు తీర్పు ఇచ్చింది. దీనికి ముందు, జ్ఞానవాపి మసీదు పూర్తిగా సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(ఏఎస్ఐ)ని వారణాసి కోర్టు కోరింది. ఏఎస్ఐ పరిశోధనలో మసీదుకు పూర్వం అక్కడ పెద్ద ఆలయం ఉండేదని తేలింది. మసీదు లోపలి భాగాల్లో హిందూ దేవీదేవతలకు సంబంధించిన గుర్తులు, తెలుగు, కన్నడ భాషలకు చెందిన పలు శాసనాలు లభించినట్లు ఏఎస్ఐ తన నివేదికలో పేర్కొంది. ముందుగా ఉన్న ఆలయ నిర్మాణాలను మసీదు నిర్మాణానికి వాడారని, మొత్తం 34 శాసనాలు దొరికాయని, వాటిలో జనార్ధన, రుద్ర, ఉమేశ్వర పేర్లు కనిపించాయని హిందూ పక్షం న్యాయవాది విష్ణుశంకర్ జైన్ ఏఎస్ఐ నివేదికను ఉటంకిస్తూ వెల్లడించారు.

# అజిత్ పవార్‌దే నిజమైన ఎన్సీపీ

## శరద్ పవార్‌కి షాక్ ఇచ్చిన మహారాష్ట్ర స్పీకర్

**మహారాష్ట్ర,ఫిబ్రవరి14(వెలుతురు):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) పార్టీ వివాదంలో మరోసారి శరద్ పవార్‌కి షాక్ తగిలింది. నిజమైన ఎన్సీపీ అజిత్ పవార్‌దే అని మహారాష్ట్ర స్పీకర్ స్పష్టం చేశారు. అజిత్ పవార్ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేది లేదని స్పీకర్ రాహుల్ నార్వేకర్ తేల్చి చెప్పాడు. అజిత్ పవార్ వర్గానికి 41 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, శరద్ పవార్ వర్గానికి 12 మంది ఎమ్మెల్యేల వర్గం ఉందని ఆయన చెప్పారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీనే నిజమైందని, అజిత్ పవార్‌కి 41 మంది ఎమ్మెల్యేల



మద్దతుతో శాసన సభలో మెజారిటీ ఉందని, దీంట్లో వివాదం ఏమీ లేదు" అని స్పీకర్ నార్వేకర్ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శరద్, అజిత్ పవార్లకు కలిపి 53 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఈ విషయంలో నిజమైన ఎన్సీపీ అజిత్ పవార్‌దే అని చెప్పింది. 2023లో ఎన్సీపీలో అజిత్ పవార్ చీలిక తీసుకువచ్చారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం అజిత్ పవార్ వర్గం మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరింది. ప్రస్తుతం బీజేపీ–శివసేన(ఏక్‌నాథ్ షిండే)–ఎన్సీపీ(అజిత్ పవార్) కలిసి ప్రభుత్వంలో ఉన్నారు.

# అబ్దుల్లాతో చర్చలు జరుపుతున్నాం...

## ప్రతిపక్షానికి వారి స్వంత పరిమితులు ఉంటాయి

## కూటమిలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కూడా భాగం

## కలిసి చర్చించుకుని ముందుకు సాగుతాం

## జైరాం రమేష్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):** ఎన్‌సీ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ స్పందించారు. అబ్దుల్లాతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రతిపక్షానికి వారి స్వంత పరిమితులు ఉంటాయని పేర్కొన్నారు. ఇండియా కూటమిలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కూడా ఒక భాగమని గుర్తుచేశారు. కలిసి చర్చించుకుని ముందుకు సాగుతామని జైరాం రమేష్ స్పష్టం చేశారు. మోడీ సర్కార్‌ను ఎదుర్కొనేందుకు విపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమిని ఏర్పాటు చేశాయి. కానీ సార్వత్రిక ఎన్నికల ముందు మాత్రం ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా ముందుకు సాగుతున్నారు. ఓట్లు చీలకూడదన్న భావనతో కూటమి ఏర్పాటు చేశారు గానీ.. ఆ దిశగా మాత్రం కూటమి శైలి ఉండడం లేదు. మరీ




ఎన్నికల సమయానికైనా సర్దుకుంటుందా? లేదంటే ఇలానే ముందుకు సాగుతుందో వేచి చూడాలి. కాగా సార్వత్రిక ఎన్నికల ముందు ఇండియా కూటమికి దెబ్బ మీద దెబ్బలు తగలుతున్నాయి. ఇప్పటికే కూటమిలోని పార్టీలు ఎవరి దారి వారిదే అన్నట్టుగా సొంత నిర్ణయాలతో ముందుకు పోతున్నాయి. ఇక బీహార్‌లో అయితే ఇండియా కూటమి నుంచి జేడీయూ అధినేత నితీష్‌కుమార్ బయటకు వెళ్లిపోయి ఎన్డీఏతో జత కట్టారు. మరికొన్ని పార్టీలు తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ, ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగుతామని ప్రకటించేశాయి. ఇప్పుడు ఈ కోవలోకి మరో పార్టీ వచ్చి చేరింది. ఇండియా కూటమిలో కీలక మద్దతుదారుగా ఉన్న జమ్మూ కాశ్మీర్ నేత ఫరూఖ్ అబ్దుల్లాకి చెందిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కూడా ఒంటరి పోరుకు సిద్ధమైంది. వచ్చే ఎన్నికల్లో తాము ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా.. మంచి విజయాన్ని సాధిస్తామని ఫరూఖ్ అబ్దుల్లా స్పష్టం చేశారు. ఇకపోతే గత నెలలో ఫరూఖ్ అబ్దుల్లా సీట్ల షేరింగ్‌పై ఏకాభిప్రాయం కుదరకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మనం దేశాన్ని రక్షించాలంటే.. విభేదాలను ప్రక్కన పెట్టి దేశం గురించి ఆలోచించాలన్నారు.

# ఐదేళ్లు అధికారాన్ని ఇస్తే ఏం చేశారు...

## ఇన్నాళ్లు మీరు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమారా?

## ఐదేళ్లలో అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చారు

## ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** ఏపీలో రాజధాని అంశంపై విపక్షాలు భగ్గమంటున్నాయి. మరో మూడు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల జరగనున్నాయి. ఈ తరుణంలో రాజధాని వ్యవహారం తీవ్ర చర్చగా మారింది. విపక్షాలకు ఈ రాజధాని వ్యవహారం టార్గెట్‌గ మారింది. అందుకు ప్రత్యామ్నాయంగ వైసీసీ ప్రభుత్వం విశాఖ రాజధాని కట్టుకునే వరకూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కోరారు. ఈ ప్రత్యామ్నాయం విపక్షాలకు మరో అస్త్రంగా మారింతోంది. దీనిపై ప్రతిపక్షాలు ఇప్పటికే తీవ్రంగా స్పందించాయి. ఈ నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల కూడా విమర్శంచారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్ మరో రెండేళ్లు కావాలని అడుగుతున్నారు అంటు ఆమె మండిపడ్డారు. ఇన్నాళ్లు మీరు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమారా? అని విమర్శంచారు.



కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాలేదని.. ఉన్నవి కూడా ఉంటాయో, లేదో తెలియని పరిస్థితి ఉందని ఆమె అన్నారు. రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చారని ఆవేధన వ్యక్తం చేశారు.ప్రధాని మోదీకి మోకరిల్లి రాష్ట్ర ప్రయోజనాలను వైసీపీ ప్రభుత్వం తాకట్టు పెట్టిందని షర్మిల విమర్శించారు. విభజన హామీలపై ఏనాడూ నోరు విప్పలేదని దుయ్యబట్టారు. ప్రజలు మీకు ఐదేళ్లు అధికారాన్ని అందిస్తే.. మీ చేతకాని తనానికి విభజన హామీల్లో ఒక్కటంటే ఒక్క కూడా అమలు కాలేదని దుయ్యబట్టారు. ప్రత్యేక ప్యాకేజీలు లేదు, పోలవరం పూర్తి కాలేదు మరి ఐదేళ్లు ఏం చేశారని అన్న జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులకు కూడా దిక్కులేదని షర్మిల అన్నారు. అమరావతి పేరుతో చంద్రబాబు చూపించింది త్రీడీ గ్రాఫిక్స్ అయితే.. ఇప్రుడు జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతునారు అన్నారు. పూటకో మాట,రోజుకో వేషం వేసే వైసీపీ నేతల వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఉమ్మడి రాజధాని అంశం తెరపైకి తెచ్చరన్నారు. రాజధాని వైఫల్యంతో ఓటమి ఖాయమని తెలిసి ప్రజలను మభ్యపెడుతునారు అన్నారు. జగన్ ప్రభుత్వానికి రాజధానిపై,రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని షర్మిల పేర్కొన్నారు.

# భారీగా డీఎస్పీల బదిలీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):** తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బుధవారం నాడు బదిలీ చేయగా.. తాజాగా మరో 26 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం నాడు హెూంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# టీడీపీకి కిషోర్ చంద్రదేవ్ గుడ్ బై

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):** కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ టీడీపీకి గుడ్ బై చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఆయన రాజీనామా చేశారు. బీజేపీతో పొత్తుపై టీడీపీ చర్చలు జరపటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. విద్వేష శక్తులతో చేతులు కలపడం సహించరాని విషయం అన్నారు కిశోర్ చంద్రదేవ్. అధికారం కోసం తన ఆత్మను అమ్ముకోలేనంటూ ఆయన చంద్రబాబుకు లేఖ రాశారు. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా అరకు ఎంపీ స్థానానికి పోటీ చేశారు కిషోర్ చంద్రదేవ్. ఎన్నికల తర్వాత ఢిల్లీకే పరిమితమయ్యారాయన. బీజేపీ, టీడీపీ మధ్య పొత్తు అంశంపై చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లి బీజేపీ కీలక నేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో ఓ దఫా చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే, పొత్తుల అంశంపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది. ఎన్డీయేలో టీడీపీ చేరికపైనా చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. టీడీపీ–బీజేపీ పొత్తు అంశంపై స్పష్టత వచ్చేందుకు మరికొంత సమయం పడుతుందని టీడీపీ వర్గాలు వెల్లడించాయి.

# శ్వాసకోశ వ్యాధితో ఇబ్బంది పడుతున్నారా..

## ఈ చిన్నివంటింటి చిట్కాలు పాటించి చూడండి



ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో అనేక సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ముఖ్యంగా శ్వాస కోసం వ్యాధులు, దగ్గు జలుబు, నోటి సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు. అయితే ప్రతి చిన్న సమస్యకు ఇంగ్లిష్ మెడిసిన్స్ ను ఉపయోగించడం కంటే.. వంటింట్లో దొరికే వస్తువులతోనే నివారణ పొందవచ్చు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కు మన నిర్లక్ష్యం చేస్తున్న పురాతన వైద్యం ఆయుర్వేదంలో చక్కటి పరిష్కారాలు ఉన్నాయి. ఈ వైద్యంతో వ్యాధి తగ్గడానికి కొంచెం ఎక్కువ సమయం ఎక్కువ తీసుకున్నా.. శాశ్వత నివారణను తక్కువ ఖర్చుతో పొందవచ్చు. ఈ నేపథ్యంలో శ్వాసకోశ వ్యాధులకు చక్కటి ఇంటి చిట్కాలను గురించి తెలుసుకుందాం..

శ్వాస కోస ఇన్ఫెక్షన్ నివారణకు సింపుల్ చిట్కాలు..

దగ్గు ,ఆయాసంతో ఇబ్బంది పడుతున్నారా.. దీనికి చక్కటి పరిష్కారం.. జిల్లేడు మొగ్గను కషాయం. ఈ కషాయంలో తాటి బెల్లం కలిపి.. దీనిని వారం రోజులు తాగడంవలన చక్కటి పరిష్కారం లభిస్తుంది. మిరియాల కషాయం లో తేనె లేదా అల్లం రసంలో తేనెతో కలిపి తాగినా శ్వాస కోస ఇన్ఫెక్షన్ నుంచి విముక్తి లభిస్తుంది. అడ్డసరం ఆకు కషాయం రోజు ఒక స్పూన్ తీసుకోవాలి. మద్దిచెక్క చూర్ణం పాలలో కలుపుకుని తాగిన నివారణ ఉంటుంది. సర్పాక్షి వేరును చూర్ణం చేసి అల్లం రసంలో కలిపి తీసుకుంటే క్రమంగా దగ్గు, ఆయాసం తగ్గుతాయి. మాచీ పత్రాన్ని నలిపి వాసన పీల్చితే శ్వాస కోశ వ్యాధులు నెమ్మదిస్తాయి. ఆయాసం నియంత్రణలో ఉంటుంది. నేల మునగ ఆకు దీనినే 'వాకుడు ఆకు' అని అంటారు. ఈ ఆకుతో దగ్గు, ఉబ్బసం వంటివి తగ్గుముఖం పడతాయి. ఇక్కడ ఇచ్చిన ఆయుర్వేద చిట్కాలు పాఠకుల ఆసక్తి మేరకు పురాతన గ్రంథాల నుంచి సేకరించిన సమాచారం ఇవ్వబడింది. ఎవరైనా ఈ చిట్కాలను పాటించే ముందు నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

# వెయిట్ లాస్ జర్నీలో.. ఈ డ్రైఫ్రూట్స్ పని అద్భుతం!

**బరువు తగ్గడం అనే ప్రక్రియలో జీవనశైలి మార్పులు, ఆహార అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే చాలామంది వెయిట్‌లాస్ కోసం నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటివి డైట్‌లో చేర్చుకుంటారు. కొన్ని డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల పోషకాలు అందడంతోపాటు బరువు తగ్గే పనిని వేగవంతం చేస్తాయి. అవేంటో ఒకసారి చూద్దాం!**



తక్కువ క్యాలరీలు.. ఎక్కువ పోషకాల కోసం డ్రై ఫ్రూట్స్ బెస్ట్ ఆప్షన్ వీటిలో అన్నిరకాల విటమిన్లు, మినరల్స్ , ఫైబర్, ఇతర సూక్ష్మపోషకాలుంటాయి. క్రమం తప్పకుండా నట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్‌ను తినడం ద్వారా ఈజీగా బరువు తగ్గుతారు. అలాగే ఎముకల ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, జుట్టు, చర్మం ఆరోగ్యంతోపాటు, కేన్సర్ నివారణకు కూడా ఉపయోగపడతాయి.క్యాన్సర్ నివారణకు కూడా ఉపయోగపడతాయి. మెదడును పనితీరును మెరుగుపరుస్తాయి. బాదం: ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రోజూ ఓ పది బాదం పప్పులను ఆరు గంటల సేపు నానబెట్టిన తరువాత తీసుకుంటే శరీరానికి కావాల్సిన హెల్దీ ఫ్యాట్స్ లభిస్తాయి.

**ఎండు ద్రాక్ష**: ఇది తక్షణ శక్తినివ్వడంతో పాటు ఆకలి తగ్గుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఆరోగ్యం ఇంప్రూవ్ అవుతుంది.

**అంజీర్**: ఎండిన అంజీరలో క్యాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ. ఇది డైజెషన్‌ను ఇంప్రూవ్ చేస్తుంది. గుండె జబ్బులకు, క్యాన్సర్‌కు, వెయిట్ లాస్‌కు ఇది బాగా పనిచేస్తుంది.ముఖ్యంగా ఆడవారికి చాలామంచిది.

**ఖర్జూరం(మితంగా)**: వీటినే డేట్స్ అంటారు. వీటి ద్వారా తక్షణ శక్తి వస్తుంది. అన్ని రకాల మినరల్స్ ఇందులో లభిస్తాయి. ఎండు ఖర్జూరంతో రక్తపోటు తగ్గుతుంది. అంతేకాదు, మలబద్ధకానికి మంచి మందు. వీటిని నానబెట్టి తింటే ఇంకా మంచిది. ఆప్రికాట్లు కూడా బరువును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆకలిని నియంత్రించి అతిగా తినడానికి చెక్ చెబుతాయి.





చియాసీడ్స్: వీటినీ నానబెట్టి తినాలి. ఇవి నీళ్లో వేయగానే చక్కగా ఉబ్బి, ట్రాన్సపరెంట్‌గా మారిపోతాయి. ఇవి జీర్ణక్రియకు సాయపడతాయి. బరువు తగ్గించే విషయంలో ఇవి అద్భుతంగా పనిచేస్తాయి. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలం. గుండె జబ్బులు, మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

**సీవీడ్ స్నాక్స్**: తక్కువ కేలరీలు ,పోషకాలు అధికంగా ఉంటాయి, సీవీడ్ స్నాక్స్ అవసరమైన ఖనిజాలను అందించడంతోపాటు, బరువు నిర్వహణకు బాగా హెల్ప్ చేస్తాయి.

జీడిపప్పు (మితంగా): జీడిపప్పులో ప్రొటీన్స్ ఎక్కువ. మినరల్స్, విటమిన్స్‌తో నిండిన జీడిపప్పు ఇమ్యూనిటీని పెంచుతుంది. బీపీని తగ్గిస్తుంది. ఇందులో హెల్దీ ఫ్యాట్స్ కూడా ఉంటాయి. అందుకే వెయిట్ లాస్ కోసం ఇది కూడా మంచి ఆప్షన్.

నోట్: ఏదైనా మితంగా తినడం ఉత్తమం. అందులోనూ షుగర్,బీపీ ఇతర జబ్బులు ఉన్న వాళ్లు వెయిట్ తగ్గాలి అనుకున్నపుడు నిపుణుల సలహా మేరకు కేలరీలు, పోషకాలను అంచనా వేసుకుని మన డైట్‌లో చేర్చుకుంటే ఫలితం అద్భుతంగా ఉంటుంది.


# గర్భం దాల్చిన మొదటి మూడు నెలలు ఈ తప్పులు అస్సలు చేయకూడదు..!



గర్భం అనేది ప్రతి మహిళకు ఎంతో సంతోషకర సమయం. ఒక స్త్రీ గర్భం దాల్చినప్పుడు, అది ఆమె జీవితంలో అత్యంత అందమైన క్షణం. గర్భధారణ సమయంలో మహిళలు తమ రాబోయే బిడ్డ గురించి ఎన్నో కలలు కంటారు.

ఈ సమయంలో మహిళలు ఒత్తిడి, అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. ఈ సమయంలో స్త్రీల శరీరం చాలా సున్నితంగా ఉంటుంది. అందుకే వారికి అదనపు జాగ్రత్తలు అవసరం. ఈ సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న అది తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. అందులోనూ గర్భం దాల్చిన మొదటి మూడు నెలల కాలం అత్యంత సున్నితమైనది. అందుకే గర్భిణీలు ఈ సమయంలో కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. గర్భం దాల్చిన వారు భారీ వ్యాయామాలకు దూరంగా ఉండాలి. గర్భం దాల్చినంత మాత్రాన వ్యాయామం పూర్తిగా మానేయవలసిన అవసరం లేదు. బాగా అలిసిపోయే వ్యాయామాలకు బదులు వాకింగ్, యోగాలాంటి సౌకర్యవంతమైన వ్యాయామాలు చేయటం మంచిది. వ్యాయామం చేసే శక్తి ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటుంది. దాని ఆధారంగా చేయగలిగేంతవరకే వ్యాయామం చేయాలి. శక్తికి మించిన వ్యాయామం వల్ల గర్భస్రావం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. కాబట్టి, గర్భం దాల్చిన మొదటి మూడు నెలలు తేలికపాటి వ్యాయామం మాత్రమే చేయండి. గర్భిణీ తమ మానసిక ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో హార్మోన్లు, శరీరంలో చాలా మార్పులు జరుగుతుంటాయి. అటువంటి పరిస్థితిలో మానసిక ఒత్తిడి కూడా చాలా వరకు పెరుగుతుంది. ఇది గర్భధారణ సమయంలో అస్సలు మంచిది కాదు. అందుకు ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉండటం మంచిది. గర్భధారణ సమయంలో మీరు ప్రశాంతంగా సరిగ్గా నిద్రపోవాలి. నిద్ర లేకపోవడం, నిద్రలేమి మీ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. అంతేకాకుండా, గర్భధారణ సమయంలో మీరు ఎక్కువగా అలసిపోతారు. అందువల్ల ఆరోగ్యకరమైన నిద్ర చాలా ముఖ్యం.

# నేడు భారీగా తగ్గిన బంగారం ధరలు



బంగారం ధరల్లో హెచ్చు తగ్గులు జరుగుతున్నాయి. అయితే ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా మహిళలు బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇటీవల పెళ్లి ముహుర్తాలు ప్రారంభం కావడంతో రోజు రోజుకు పసిడి ధరలు దిగొస్తున్నాయి. దీంతో మహిళలు బంగారం కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. నేడు బంగారం రేట్లు తగ్గాయి. నిన్నటితో పోలిస్తే.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 100 తగ్గడంతో రూ. 56, 900గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారంపై రూ. 110 తగ్గగా రూ. 62, 070గా విక్రయిస్తున్నారు. అయితే వెండి ధరలు మాత్రం పెరిగాయి. కిలో వెండి రూ. 76, 000గా ఉంది. ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.

హైదరాబాద్‌లో నేటి బంగారం ధరలు:
22 క్యారెట్ల బంగారం ధర- రూ. 56, 900
24 క్యారెట్ల బంగారం ధర- రూ. 62, 070
విజయవాడలో నేటి బంగారం ధరలు:
22 క్యారెట్ల బంగారం ధర- రూ. 56, 900
24 క్యారెట్ల బంగారం ధర- రూ. 62, 070

# హిందూ వృద్ధిరేటు

**ప్రస్తుత సంవత్సర ధరల్లో జాతీయాదాయాన్ని లెక్కిస్తే జాతీయాదాయంలో పెరుగుదల వస్తు ఉత్పత్తి పెరుగుదల, ధరల పెరుగుదల వల్ల సంభవించవచ్చు. ధరలు పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు జాతీయాదాయాన్ని స్థిర ధరల్లో లెక్కిస్తారు. లేదా ప్రస్తుత ధరలతో లెక్కిస్తే వాస్తవాదాయాన్ని పొందేందుకు జాతీయాదాయాన్ని డిప్లేట్? చేస్తారు. ధరలు పెరుగుదల ప్రభావాన్ని తొలగించేందుకు డిప్లేటర్?ను ఉపయోగిస్తారు. అయితే జాతీయాదాయం అనేది జనాభా ప్రభావాన్ని లెక్కించదు. దీనికోసం జాతీయాదాయానికి బదులు తలసరి ఆదాయం గణించాలి. తలసరి ఆదాయం జీవన ప్రమాణాన్ని సూచిస్తుంది.**



వృద్ధిరేటు అంటే ముందు సంవత్సర జాతీయ ఆదాయం లేదా తలసరి ఆదాయంతో పోల్చినప్పుడు, ప్రస్తుత సంవత్సర జాతీయ ఆదాయం లేదా తలసరి ఆదాయంలో వచ్చిన మార్పును శాతంలో వ్యక్తపరిస్తే వచ్చేది వృద్ధిరేటు.

వృద్ధిరేటు (g)= Qt-Qt-1/Qt-1 X 100

నామమాత్రపు జాతీయాదాయం కంటే వాస్తవ జాతీయ ఆదాయమే ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని సూచిస్తుంది. అయితే, వాస్తవ జాతీయాదాయం కూడా జనాభా పెరుగుదల ప్రభావాన్ని లెక్కలోకి తీసుకోదు. అందుకే తలసరి ఆదాయాన్ని గణిస్తారు. ప్రణాళికలు ప్రారంభమైనప్పటి నుంచి మొదటి 30 ఏండ్ల కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 3.5శాతం మాత్రమే. అల్పంగా ఉన్న ఈ వృద్ధిరేటును ప్రొఫెసర్? రాజ్?కృష్ణ హిందూ వృద్ధిరేటుగా వ్యాఖ్యానించారు. ఈ కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు కంటే తలసరి ఆదాయ వృద్ధిరేటు తక్కువగా 1.4శాతం మాత్రమే నమోదైంది.

ఈ కాలంలో జనాభా పెరుగుదల రేటు అధికంగా ఉండటమే కారణం. తర్వాత 30 ఏండ్ల కాలంలో జాతీయాదాయ వృద్ధిరేటు 5.9శాతానికి పెరిగింది. అంటే రాజ్?కృష్ణ పేర్కొన్న హిందూ వృద్ధిరేటు భారతదేశం అధిగమించగలిగింది. ఈ కాలంలో తలసరి ఆదాయ వృద్ధిరేటు కూడా 3శాతంపైన పెరిగింది. మొదటి 30 ఏండ్లలో కంటే తర్వాత 30 ఏండ్లలో తలసరి ఆదాయ వృద్ధిరేటు అధికంగా ఉండటానికి 1980 నుంచి దేశంలో జనాభా పెరుగుదల రేటు తగ్గడమే కారణం.

2011-12 నుంచి 2020-21 జాతీయాదాయ వృద్ధి 4.8శాతం. మొదటి 30 ఏండ్లలో వృద్ధిరేటు కేవలం 3.5శాతమే(హిందూ వృద్ధి రేటు) తర్వాత 30 ఏండ్లలో 5.9శాతం నమోదైంది. మొత్తం 30 సంవత్సరాల్లో 4.7శాతం వృద్ధి నమోదైంది. సంస్కరణల తర్వాత ఈ వృద్ధిరేటు మరీ ఎక్కువగా కనిపిస్తుంది(6.4శాతం). ఇండియాలో 2011-12 స్థిర ధరల్లో 8 శాతం అంతకంటే ఎక్కువ వృద్ధి నమోదైన సందర్భాలు 7. ప్రణాళికల వారీగా వృద్ధిరేటు దృష్ట్యా ఇండియాలో అత్యధిక, అత్యల్ప జీడీపీ వృద్ధిరేట్ల జీఎన్?ఐలో అత్యధిక వృద్ధిరేటు 11వ ప్రణాళిక, ప్రస్తుత ధరల్లో ఎన్?ఎన్?ఐలో అత్యధిక వృద్ధిరేటు 10వ ప్రణాళిక, స్థిర ధరల్లో ఎన్?ఎన్?ఐలో అధిక వృద్ధిరేటు 10వ ప్రణాళిక, ప్రస్తుత ధరల్లో అత్యల్ప వృద్ధిరేటు మూడో ప్రణాళిక, స్థిర ధరల్లో అత్యల్ప వృద్ధిరేటు నాలుగో ప్రణాళికలో నమోదైంది.

మొదటి ప్రణాళికలో వృద్ధిరేటు లక్ష్యం 2.1 కంటే సాధించిన వృద్ధిరేటు 4.6శాతం ఎక్కువగా ఉంది. రెండో ప్రణాళికలో 4.5 వృద్ధి లక్ష్యం నిర్దేశించుకున్నప్పటికీ 4.1 శాతం మాత్రమే సాధించింది. 3, 4వ ప్రణాళికల్లో 5శాతంపైనే లక్ష్యం నిర్దేశించుకున్నప్పటికీ 3శాతం వరకే సాధించడమైంది. ఐదో ప్రణాళికలో వృద్ధిరేటు లక్ష్యం అధిగమించడమైంది. నిరంతర ప్రణాళిక చివరి సంవత్సరం 1979-80లో రెండో అత్యధిక రుణాత్మక వృద్ధి 5.9శాతం నమోదైంది. ఆరో ప్రణాళికలో వ్యవసాయ రంగంలో మంచి ప్రగతి, సేవారంగంలో మంచి వృద్ధిని సాధించడం వల్ల వృద్ధిరేటు లక్ష్యాన్ని మించడమైంది.

ఏడో ప్రణాళికలో కూడా మంచి వృద్ధి నమోదైంది. సంస్కరణలు ప్రారంభించిన మొదటి ప్రణాళిక (8వ ప్రణాళిక)లో లక్ష్యం కంటే సాధించిన వృద్ధి ఎక్కువగా ఉంది (లక్ష్యం 5.6, సాధించింది 6.5). ఈ ప్రణాళికలో సాధించిన వృద్ధిని 9వ ప్రణాళికలో (5.4) సాధించలేకపోయాం. ఇందుకు వ్యవసాయం రంగం, మాన్యుఫాక్చరింగ్? రంగం తక్కువ వృద్ధి సాధించడమే కారణం. 10వ ప్రణాళికలో జాతీయ ఆదాయ వృద్ధి 7.6శాతం కాగా, జీడీపీ వృద్ధి 7.8శాతం (లక్ష్యం 8శాతం). 9వ ప్రణాళికలో సాధించిన వృద్ధిరేటు కంటే ఇది ఎక్కువ.


అంతేకాక ప్రపంచంలో చైనా తర్వాత వేగంగా వృద్ధి చెందిన దేశాల్లో రెండో స్థానంలో నిలిచింది. 11వ ప్రణాళికలో 9శాతం వృద్ధిని సాధంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కానీ సాధించిన జీడీపీ వృద్ధి 8శాతం, ఎన్?ఎన్?పీ 7.5శాతం. 12వ ప్రణాళికలో వృద్ధిరేటు లక్ష్యం 8శాతం. వాస్తవంగా సాధించిన ఎన్ఎన్?పీ వృద్ధి 6.7శాతం. అయినా ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎక్కువ వృద్ధిని సాధిస్తున్నాం. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటి.

ప్రపంచ మందగమనం వల్ల భారత వృద్ధిరేటు 2019-20లో తగ్గింది.

ప్రణాళికలు వృద్ధి : 1950-80 వరకు ఇండియాలో తక్కువ వృద్ధి నమోదైంది. దేశంలో పెట్టుబడి రేటుతక్కువ ఉండటమే కారణం. మూలధన ఉత్పత్తి నిష్పత్తి అనుకూలంగా ఉండేది కాదు. అనుకున్న లక్ష్యం కంటే తక్కువ వృద్ధి రేటు సాధించిన ప్రణాళిక మూడో ప్రణాళిక. ఇందుకు కారణం 1962 చైనా దురాక్రమణ, 1965 పాకిస్తాన్?తో యుద్ధం, 1965-66, 1966-67ల్లో కరువును ఎదుర్కొన్నారు. తలసరి ఆదాయ వృద్ధిరేటు అధికంగా నమోదైన ప్రణాళిక 11వ ప్రణాళిక(6).

స్థిర ధరల్లో తలసరి ఆదాయ వృద్ధిరేటు అత్యల్పంగా నమోదైన ప్రణాళిక 4వ ప్రణాళిక (0.7శాతం).






# ధర్మ సందేహాలు

**పిల్లలకు పుట్టు వెంట్రుకలు ఎప్పుడు తీయాలి?**

పిల్లలకు '9 ' వ నెలలో కాని, '11 'వ నెలలో కాని, '3 'వ సంవత్సరం లో కాని తీయవలెను.

**పిల్లలకు అన్నప్రాసన ఎన్నో నెలలో చేయాలి ?**

ఆడ పిల్లలకు '5 ' వ నెలలో, మగ పిల్లలకు '6 ' వ నెలలో అన్న ప్రాసన చేయాలి.

**పంచామృతం, పంచగవ్యములు అని దేనిని అంటారు?**

ఆవు పాలు,ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచ దార, వీటిని పంచామృతం అని,

ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, ఆవు పేడ, ఆవు మూత్రము, వీటిని పంచగవ్యములు అంటారు.

**ద్వారానికి అంత ప్రాముఖ్యం ఎందుకు ఇస్తారు?**

ద్వారానికి పైనున్న కమ్మి లక్ష్మి స్వరూపము, అందుకే దానికి మామిడి తోరణం కడతారు. క్రింద కమ్మి పవిత్ర మైనది, కనుక దానికి పసుపు రాస్తారు. శాస్త్ర పరంగా చెప్పాలంటే గడప కు పసుపు రాయడం వల్ల క్రిమి కీట కాలు, విష పురుగులు ఇంట్లోకి రాకుండా ఉండటానికి అనుకోవచ్చు.

**తీర్థాన్ని మూడుసార్లు తీసుకుంటారు. ఎందుకు?**

తొలితీర్థము శరీర శుద్ధికి,శుచికిరెండవ తీర్థం ధర్మ,న్యాయ ప్రవర్తనకు మూడవ తీర్థం పవిత్రమైన పర మేశ్వరుని పరమ పదము కొరకు.

తీర్థ మంత్రం:

అకాల మృత్యుహరణం సర్వవ్యాది నివారణం
సమస్త పాప శమనం విష్నుపాదోధకం శుభం.

**స్నానము ఎలా చేయవలెను?**

నదిలో ప్రవహామునకు ఎదురుగ పురుషులు, వాలుగ స్త్రీలు చేయవలెను.

చన్నీటి స్నానము శిరస్సు తడుపుకొని, వేడి నీటి స్నానము పాదములు తడుపుకొని ప్రారంబించ వలెను.

స్నానము చేయునపుడు దేహమును పై నుండి క్రిందకు రుద్దు కొనిన కామేచ్ఛ పెరుగును. అడ్డముగా రుదుకోనిన కామేచ్ఛ నశించును.

సముద్ర స్నానము చేయునపుడు బయట మట్టిని లోపలి వేయవలెను. నదులలో, కాలువలు, చెరువులలో చేయునపుడు లోపల మట్టిని ముమ్మారు బయట వేయ వలెను.(అవి పూడి పోకుండా ఉండటానఇకి)

**ఏ ప్రదేశాల్లో జపం చేస్తే ఎంత ఫలితము ఉంటుంది?**

గృహంలో ఎంత చేస్తే అంత ఫలితం ఉంటుంది. నది ప్రాంతంలో చేస్తే రెట్టింపు ఫలితం వస్తుంది.

గోశాలలో చేస్తే వంద రెట్లు, యాగశాలలో అంతకు మించి ఫలితం వస్తుంది. పుణ్య ప్రదేశాల్లో,

దేవాతా సన్నిదిలోను చేస్తే పదివేల రెట్లు వస్తుంది. శివసన్నిదిలో చేస్తే మహోన్నతమైన ఫలం వస్తుంది. పులి తోలు మీద కుర్చుని జపిస్తే మోక్షం కలుగుతుంది. అలాగే వెదురు తడక మీద కుర్చుని జపం చేస్తే దరిద్రం ఆవహిస్తుంది.

రాతి మీద కుర్చుని జపిస్తే రోగాలు వస్తాయి. నేల మీద కూర్చొని చేస్తే దుఖము, గడ్డి మీద చేస్తే కీర్తి నాశనం అవుతుంది.

**పూజగది తూర్పు ముఖంలో ఉండాలని ఎందుకు అంటారు?**

తూర్పునకు అధిపతి ఇంద్రుడు, ఉత్తరానికి అధిపతి కుబేరుడు. అందుకే పూజగది తూర్పుముఖంగా కాని, ఉత్తర ముఖం గా కాని ఉండాలని అంటారు. దక్షిణానికి అధిపతి యముడు. అందుకే దక్షిణ ముఖంగా ఉండకూడదని అంటారు.

**ఏ ఏ సమయాల్లో ఏ దేవుణ్ణి పూజించాలి?**

సూర్య భగవానుని 4.30 నుంచి ఆరులోగా పూజించాలి. ఈ సమయంలో పూజ శ్రీ రాము నికి, శ్రీ వెంకటేశ్వరునికి కూడా ప్రీతీ. ఆరు నుంచి ఏడున్నర వరకు మహాశివుడ్ని, దుర్గను పూజించిన మంచి ఫలము కలు గును. మధ్యాహ్నము పన్నెండు గంటలప్పుడు శ్రీ ఆంజనేయ స్వామిని పూజించిన హనుమ కృపకు మరింత పాత్రు లగుదురు. రాహువునకు సాయంత్రము మూడు గంట లకు పూజించిన మంచి ఫలితము కలుగుతుంది. సాయంత్రం ఆరు గంటల సమయాన అనగా సూర్యాస్త మయమున శివపూజకు దివ్యమైన వేల.రాత్రి ఆరు నుంచి తొమ్మిది వరకు లక్ష్మీదేవిని పూజించిన ఆమె కరుణ కటాక్షములు ఎక్కువగా ఉంటాయి. తెల్లవారు జామున మూడు గంటలకు శ్రీమహా విష్ణువును పూజిస్తే వైకుం టవాసుడి దయ అపారంగా ప్రసరిస్తుంది.

**హనుమంతునకు, సువర్చాలకు వివాహం జరిగిందా?**

కొన్ని ఆలయాల్లో ఏకంగా వివాహం కూడా జరిపి స్తున్నారు. హనుమంతుడు బ్రహ్మచారి. సూర్యుని కుమార్తె పేరు సువర్చల. హనుమ సూర్యుని వద్ద విద్యా బ్యాసం చేశాడు. ఆ సమయంలో సువర్చల హనుమని ఇష్టపడింది. విషయం తెలిసిన సూర్యుడు

విద్యాభ్యాసం అనంతరం హనుమని గురుదక్షిణగా సువర్చలాను వివాహమాడమన్నాడు. హనుమ కలియు గాంతం వరకు ఆగమన్నాడు.

ఆ తర్వాత వివాహం చేసుకుంటానని చెప్పాడు. కాబట్టి సువర్చలను హనుమ కలియుగం అంతమైన తర్వాతే వివాహం చేసుకుంటాడు. ఇచ్చిన మాట ప్రకారం, సూర్యునికిచ్చిన గురుదక్షిణ ప్రకారం.

**ఈశాన్యాన దేవుణ్ణి పెట్టె వీలులేకపోతే?**

మారిన జీవన పరిణామాల దృష్ట్యా, ఉద్యోగ నిర్వహ నలవల్ల ఎక్కడికైనా వెళ్ళవలసి వస్తుంది. అలాంటప్పుడు దేవుణ్ణి ఈశాన్యాన పెట్టుకునే అవకాశం ఉండకపోవచ్చు. అలాంటప్పుడు దేవుడు పశ్చిమాన్ని చూసేలా ఏర్పాటు చేసుకోవాలి.

**పిల్లలు లేని వారు సుబ్రమణ్యస్వామిని ఎందుకు పూజిస్తారు?**

పార్వతి,పరమేశ్వరులను దర్శించడానికిఅనేక మంది తాపసులు కైలసానికి వస్తారు.అందులో దిగంబర ఋషులు ఉండటంతో

సుబ్రమణ్యస్వామి హేళనగా నవ్వాడు. దానికి పార్వ తిదేవి పుత్రుని మందలించి, మర్మాంగాలు సృష్టి వృద్ధి కోసం సృష్టించినవి,

జాతికి జన్మస్థానాలు అని తెలియచెప్పింది. తల్లి జ్ఞాన భోధతో సుబ్రమణ్యస్వామి సర్పరూపం దాల్చాడు కొంతకాలం. జీవకణాలు పాముల్లా ఉంటాయని మనకు తెల్సిందే. ఆ తర్వాత వాటికి అధిపతి అయాడు. అందు వల్లే జీవకణాల అధిపతి అయిన సుబ్రమణ్యస్వామి ని పూజిస్తే పిల్లలు పుట్టని దంపతులకు సంతానం కలు గుతుంది.

**మహాభారాతాన్ని వినాయకుడు ఎక్కడ వ్రాశాడు?**

వ్యాసుడు చెపుతుంటే వినాయకుడు ఘంటం ఎత్త కుండా వ్రాసింది మన భారత దేశ చివర గ్రామమైన "మాన"లో. హిమాలయాల్లో ఉంది ఈ గ్రామం. భదిరి నాత్ వెళ్ళినవారు తప్పనిసరిగా ఈ గ్రామాన్ని దర్శి స్తారు. "జయ" కావ్యమనే మహాభారతాన్ని వినాయ కుడు వ్యాసును

పలుకు ప్రకారం రాస్తుంటే పక్కన ప్రవహిస్తున్న సరస్వతి నది తన పరుగుల,ఉరుకుల శబ్దాలకి అంత రాయం కలగకూడదని మౌనం వహించి ప్రవహిస్తుంది. ఈ అధ్బుతాన్ని మీరు ఇప్పుడు కూడా చూడవచ్చు. ఆ ప్రదేశాన్ని దాటగానే మల్లి గలగలలు.

**శ్రీకృష్ణుడు నెమలి పించాన్ని ఎందుకు ధరిస్తాడు?**

సృష్టిలో సంభోగం చెయ్యని ప్రాణి నెమలి మాత్రమే. శ్రీ కృష్ణుని పదహారువేలమంది గోపికలు. అన్నివేల మంది భామలతో శ్రీ కృష్ణుడు సరససల్లాపాలు మాత్రమే చేశాడు. అల్లరి చేసి ఆడాడు. అంతవరకే మెలిగాడు. ఆవి షయాన్ని తెలియచేయడమే శ్రీకృష్ణుడి

పైనున్న నెమలిపించం భావం. శ్రీకృష్ణుడు కొంటె వాడు మాత్రమే. అయితే శ్రీకృష్ణుడు భోగిగా కనిపించే యోగీశ్వరుడు. వారందరితో పవిత్ర స్నేహసన్నితంగా ఉన్నానని పదపదే చెప్పడమే నెమలిని ధరించడం. నెమలి అంత పవిత్ర మయినది కనుకే మన జాతీయపక్షి అయింది.

**అయిదో తనమంటే?**

ముత్తయిదువ అని అర్థం. పసుపు, కుంకుమ, గాజులు, మెట్టెలు, మాంగల్యం. స్త్రీ ఈ అయిదు అలంక రణలతో కల కల లాడుతుండాలి. స్త్రీకి వివాహం అయిన తర్వాతే మెట్టెలు, మాంగల్యం వస్తాయి.

**స్త్రీలు జుట్టు విరబోసుకొని ఎందుకుండరాదు?**

ఈ చర్య పిశాచాలకు ఆహ్వానం వంటిది. అనేక దుష్ట గ్రహాలూ ఆ సమయంలో ఆవహించి కల్లోలపరిచే శక్తి జుట్టు విరబోసుకున్నప్పుడే వాటికి వస్తుంది. దానికి తోడు విరబోసుకున్న స్త్రీని చూసిన పురుశిడికి ఆ స్త్రీమీద కామం కలుగుతుంది. తద్వారా కుటుంబ సమస్యలు వస్తాయి. అలాగే జుట్టు విరబోసుకు తిరుగుతుంటే లక్ష్మీదేవి అక్కకు కూడా ఆహ్వానమే.

**దేవతల వాహనములు**

| దేవతామూర్తులు | వాహనములు |
|---|---|
| గంగానది | మొసలి |
| యమునానది | తాబేలు |
| ఇంద్రుడు | ఐరావతం |
| చంద్రుడు, వాయుదేవుడు | లేడి |
| శివుడు | వృషభము |
| శని | కాకి, గ్రద్ద |
| సూర్యుడు | ఏడుఅశ్వాలు పూన్చిన రథం |
| రతిమన్మదులు | చిలుక |
| సరస్వతి,బ్రహ్మదేవుడు | హంస |
| లక్ష్మి దేవి | గుడ్లగూబ |
| పార్వతిదేవి | సింహము |
| అమ్మవారు | పెద్ద పులి |
| హనుమంతుడు | ఒంటె |

**ధర్మ, న్యాయ శాస్త్రాల్లో గర్భ స్రావం**

ఇష్టంగా కాని, పరిస్థితులను బట్టి కాని ఎ స్త్రీ అయిన గర్భ స్రావం చేయిన్చుకోన్నచో ఆ పాపానికి ప్రాయశ్చితము లేదు. బ్రహ్మ హత్యా పాతకం కంటే రెండు రెట్లు అధికం. కాబట్టి దానికి కారణమైన మగ వానికి నాలుగు రెట్లు పాపాము.

**యజ్ఞోపవీతము నందు 9 పోగులేమిటి?**

యజ్ఞోపవీతము తొమ్మిది పోగుల్లో తొమ్మిది దేవ తలు ఉంటారు. బ్రహ్మ , అగ్ని, అనంతుడు, చంద్రుడు, పిత్రు దేవతలు, ప్రజా పతి వాయువు, సూర్యుడు , సర్వ దేవతలు నివశిస్తారు.

**సంధ్యా వందనము ఏ సమయంలో చేయాలి?**

సూర్యోదయానికి అరగంట ముందు అంటే ఒకట్టి న్నర గడియల ముందు నక్షత్రములు సమాప్తమవు తాయి. కాబట్టి సూర్యోదయానికి అరగంట ముందు కాలం లోనే సంధ్యోపాసనం చేయాలి.

**పంచామృతము ఎలా తయారు చేయాలి?**

పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచాదారాలని అరటి పండుతో జత చేర్చి కొబ్బరి నీరు కావలసినంత కలిపి చేసేది పంచామృతము. పాలు, పెరుగు, నెయ్యి,ఈ మూడు ఒక్కటి గానే లెక్కిన్చుకోవాలి.

**ఈ ఏడుగురు చిరంజీవులు**


అశ్వద్ధామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమం తుడు, విభీషణుడు, క్రుపాచార్యులు, పరుష రాముడు, ఈ ఏడుగురు చిరంజీవులు.

నిత్యం వీరిని స్మరించడం వల్ల ఆనందంగా వందేళ్ళు జీవిస్తారు. ఎనిమిదో వానిగా మార్కండేయున్ని స్మరిం చడం ద్వారా మృత్యు భయం వీడిపోతుంది.

# ధర్మజిజ్ఞాస

## తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలంటారు కదా! మరి దేవుళ్లకి ఈ పూజలూ వ్రతాలూ ఎందుకు? తలిదండ్రులకి రోజూ నమస్కరిస్తే చాలుగా?!

భగవంతుడి పేరిట పూజలూ వ్రతాలూ చేస్తూ వాటిలో మునిగిపోయి వయసులో పెద్ద అయిన తల్లిదండ్రులకి సకాలంలో భోజనం పెట్టని పక్షంలో, అలాగే తలిదండ్రుల్ని సక్రమంగా గౌరవించని



పక్షంలో ఈ వ్రతాలూ, పూజలూ వ్యర్థమే అని చెప్పడం వాళ్లని ప్రత్యక్ష దైవాలనడంలోని అంతరార్థం. తిండి తినని పక్షంలో వ్యాధి వికటించే పరిస్థితిలో తల్లిగాని తండ్రిగాని ఉంటే వాళ్లకి ప్రత్యేకమైన వంటని చేయించి ఆబ్దికం నాడైనా సరే మరో ప్రదేశంలో భుజింప చెయ్యాలని ధర్మశాస్త్రం నిశ్చయించి చెప్పింది.

**ఏకలవ్యుని విషయంలో ద్రోణుడు ఎందుకలా చేశాడు?**

ఏకలవ్యుడు ఒక ఆటవిక జాతి యువకుడు. ద్రోణాచార్యుని వద్ద విలువిద్యను అభ్యసించాలన్న తన కోరికను ద్రోణుడికి తెలియచేసాడు. కొన్ని కారణాల వల్ల ద్రోణుడు అతని కోరికను తిరస్కరించాడు. దాంతో ఏకలవ్యుడు బంకమట్టితో ద్రోణుని విగ్రహాన్ని ప్రతిష్టించుకుని స్వాధ్యయనం ప్రారంభించాడు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు అర్జునునితో సమానంగా నైపుణ్యాన్ని సంపాదించాడు. ఒకసారి విలువిద్య సాధనకు అర్జునుడు, ద్రోణుడు తదితరులు అడవికి వేట కుక్కలను తీసుకువెళ్లారు. అందులోని ఒక కుక్క ఏకలవ్యుడు ఉన్న ప్రదేశానికి వెళ్లింది. కొత్తవేషధారణతో ఏకలవ్యుడు కనిపించేసరికి గట్టిగా అరిచింది. కుక్క అరుపుకు చిరాకు కలిగిన ఏకలవ్యుడు ఆ కుక్క నోరు తెరచి. తిరిగి మూసుకునే వ్యవధిలో దాని నోటిలోనికి 7 బాణాలు వేసాడు. తరువాత ఆ కుక్క అత్యంత దయనీయంగా అర్జునునికి కనిపించింది.

విచారించగా ఆ ప్రాంతంలో ఏకలవ్యుడు అనే అతను విలువిద్య నేర్చుకుంటున్నాడని తెలిసింది. ద్రోణాచార్యులు ఏకలవ్యుడిని చూడటానికి వెళ్లారు. ఏకలవ్యుడు తన గురువు గారికి ఘనంగా స్వాగతం పలికాడు. ఏకలవ్యుడి విలువిద్య చూసి ఎంతో సంతోషించారు. అయితే, విలువిద్యలో ఎంతో నైపుణ్యం ఉండి కూడా ధర్మాదర్మ విచక్షణ లేకుండా తనను చూసి అరచింది అనే చిన్న కారణానికి దాని నోట్లోకి బాణాలు వేసి మూగజీవం మీద తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఏకలవ్యుడి వల్ల లోకానికి, ప్రజలకు ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ద్రోణుడు, రాబోయే ప్రమాదాలను ముందే నివారించటానికి ఏకలవ్యుని కుడిచేతి బొటన వేలుని దక్షిణగా ఇమ్మని అడిగాడు. గురువు పట్ల ఎనలేని భక్తి ప్రపత్తులు గల ఏకలవ్యుడు తన భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించక, తన కుడిచేతి బొటనవేలుని కోసి గురు దక్షిణగా సమర్పించాడు.

ద్రోణుడు ఆశించినట్లుగానే ఏకలవ్యుడు ఇక తన విలువిద్యను ప్రదర్శించ లేక పోయాడు.

# అన్నీ ఆయన కోసమే..


**ఇస్లాం వెలుగు**

మానవుడు ఈ ప్రపంచంలో అనేక వాటిని ప్రేమిస్తాడు. కొన్నింటిని చాలా ప్రియమైనవిగా భావి స్తాడు. తల్లిదండ్రుల్ని, భార్యాబిడ్డల్ని, బంధుమి త్రుల్ని ప్రేమిస్తాడు. తనఇం టిని, తన ఊరును, తన దేశాన్ని, తన జీవనసామగ్రిని, పెంపుడు జంతువుల్ని, కొన్ని వస్తువుల్ని, కొన్ని జ్ఞాపకాలను ప్రేమిస్తాడు. ఇది మానవ సహజం. ఆయా పరిధుల్లో ధర్మసమ్మతం. అయితే ఇవన్నీ దేవుని ప్రేమకు, ఆయన ప్రవక్తపై ప్రేమకు లోబడి ఉండాలి. దీన్నే ఈమాన్ (విశ్వాసం) అంటారు. దీని ప్రత్యేకత ఏమి టంటే, ఎప్పుడైనా ఈ రెండింటి మధ్య ఎదురుబొ దురు వ్యవహారం సంభవిస్తే..

దేవుడు, దేవుని ప్రవక్త ప్రేమ మాత్రమే ఆధిక్యం పొందాలి. మిగతా ప్రేమలన్నీ తరువాతనే.ఒక వ్యక్తి దేవుని ప్రేమలో నిమగ్నమైనప్పుడు, దైవస్మరణ, చింతనలో లీనమైనప్పుడు, ఆరాధనలో, సేవలో రేయింబవళ్ళు గడినప్పుడు, కృతజ్ఞతా భావంతో అతని ఆత్మ తన్మయత్వం చెందుతున్న ప్పుడు, దైవ మార్గంలో కష్టాలు, కడగండ్లు భరిస్తున్నప్పుడు దేవుని కరుణా కటాక్ష వీక్షణాలు అతనిపై ప్రసరిస్తాయి.

దైవం అతణ్ణి తన ప్రత్యేక అనుగ్రహానికి పాత్రుణ్ణి చేస్తాడు. ఈవిధంగా ఒక బలహీనుడైన మనిషి తన చిరు ప్రయత్నంతో దేవుని ప్రేమను పొందగలుగుతాడు. ఆయన కారుణ్యం అత నిపై కుండపోతగా వర్షిస్తుంది. అంటే సర్వకాల సర్వావస్థల్లో దైవ ప్రేమ, దైవప్రవక్త ప్రేమ ఉచ్ఛ్వాస నిశ్వాసలుగా ఉండాలి. ఏపని చేసినా, చేయక పోయినా దైవ ప్రేమ కోసం మాత్రమే కావాలి. ప్రవక్తమహనీయుల వారు ఇలా చెప్పారు. 'ఎవరైతే అల్లాహ్ కొరకే ప్రేమిస్తారో, అల్లాహ్ కొరకే ద్వేషిస్తారో, ఇచ్చినా ఆయన కోసమే, ఇవ్వకున్నా, నిరాకరించినా ఆయన కోసమే చేస్తారో అలాంటి వారు తమ విశ్వాసాన్ని పరిపూర్ణం చేసుకున్న వారవుతారు'.అంటే, మానవ సంబంధాలు కూడా దేవుని ప్రేమ బద్ధమై ఉండాలి. ఎటువంటి ప్రాపంచిక ప్రయోజనాలు కాని, భౌతిక అవసరాలు కాని వీటికి ప్రేరణ కాకూడదు.

ఎవరిపట్లనైనా ప్రేమానురాగాలు కలిగి ఉన్నామంటే, లేక ఎవరితోనైనా విభేధిస్తున్నామంటే దైవ సంతోషమే దానికి పునాది కావాలి. ఎవరికైనా ఏదైనా ఇచ్చినా అది కూడా దైవం కోసమే కావాలి. ఒక నిరుపేదకు ఫలానా సాయం చేయడం వల్ల దేవుడు నన్ను ప్రేమిస్తాడు అన్నభావనే పునాదిగా




ఉండాలి. ఎంతగొప్ప పని చేసినా, ఎంతమంచి పని చేసినా దైవ ప్రసన్నత కోసం మాత్రమే చేయాలి. దాని వెనుక మరే ప్రయోజనమూ ఉండకూడదు. ఏదో ఆశించి చేయకూడదు. నలుగురూ చూడాలని, తనను పొగడాలని ప్రదర్శనా బుద్ధితో చేస్తే అది ఎంత గొప్ప సత్కార్యమైనా బూడిదలో పోసిన పన్నీరే.

# విధేయత లేని ప్రార్థనలు అర్థరహితం

ప్రవాహం లాంటి ప్రార్థనా ధాటి కొందరిది. అంతటి ఆత్మీయా వేశం వారి నిజ జీవితంలో ఉంటుందా అంటే అనుమానమే. అద్భుతమైన పదాలు ఏరి కూర్చిన పూదండ మరికొందరి ప్రార్థన. ఆ ఆత్మీయ సౌందర్యం వారి విశ్వాస జీవితంలో మాత్రమే కనిపించదు.. నవరసాలూ గొంతులోనే పలికిస్తూ సాగే ఏక పాత్రాభినయం మరికొందరి ప్రార్థన. కాని వారి విశ్వాస జీవితం నిండా నీరసమే, నటనే. దేవునితోనే నేరుగా సంభా షించే మహిమానందకరమైన సాధనంగా దేవుడే మన కిచ్చిన 'ప్రార్థన' అనే ఆరాధనా మాధ్యమం తాలూకు సరికొత్త రూపాలివి. ప్రార్థనాశక్తిని తక్కువచేసే ప్రయత్నం కానే కాదిది.

'విశ్వాసికి ప్రార్థన ప్రాణవాయువు'. ప్రార్థన సర్వస్వమే, కాని మన క్రియలకు ప్రత్యామ్నాయం కాదు. ఐగుప్తు దాస్య విముక్తి నాటి రాత్రి మోషే వెంబడి నడిచిన లక్షలాది మంది ఇశ్రాయేలీయులు తమ త్రోవలో ముందుకు సాగకుండా అడ్డుపడ్డ ఎర్ర సము ద్రాన్ని, వెనక తరుముకొస్తున్న ఫరో సైన్యాన్ని చూసి భయపడి 'ఐగుప్తులో మాకు సమా ధులు లేవని మమ్మల్నిక్కడికి తెచ్చావా?' అంటూ మోషే మీద విరుచుకుపడగా, వారికి భయపడి మోషే దేవుణ్ణి ప్రార్థిస్తుండగా, ఇది ప్రార్థించే సమయమా? అని గద్దిస్తూ,'నీ చేతి లోని కర్రతో సముద్రాన్ని కొట్టి, అదిచ్చే దారిలో ముందుకు సాగిపో!!' అన్నాడు దేవుడు (నిర్గమ 14:13–16). దేవుని ఆజ్ఞలకు విధేయులవడానికన్నా ప్రార్థించడానికే ప్రాధాన్యతనిచ్చే వారికి దేవుడు వేసే మొట్టికాయ ఇది.



ప్రార్థన గొప్పది కాని దేవుని పట్ల, దేవుని ఆజ్ఞలపట్ల మన 'విధేయత' మరెంతో గొప్పది. క్రియలు లేని, దేవుని పట్ల విధేయత లేని ప్రార్థన అర్థర హితమైనది. యెరికో తర్వాత 'హాయి' పట్టణంలో ఇశ్రాయేలీయులు ఓడిన పుడు మొహం చెల్లక ప్రార్థిస్తున్న యెహోషువను, ఓటమికి కారణమైన పాపం ఎక్కడుందో తెలుసుకో కుండా ప్రార్థన ఎందుకు చేస్తున్నావని దేవుడు నిలదీ శాడు (యెహోషువ 7:10). అపుడు ఆకాను అనే వ్యక్తి చేసిన అవిధేయతా పాపం బట్టబయలై, ప్రాయశ్చిత్తం కూడా జరిగింది. 'నీవు బలిపీఠం మీద అర్పణ చెల్లిస్తు న్నపుడు, ఎవరితోనైనా నీకు విరోధమున్నదని గుర్తొస్తే, అర్పణనొదిలేసి వెళ్లి ముందు సమాధానపడాలి' అన్న యేసుక్రీస్తు ఆదేశం కొత్తనిబంధనకాలపు మన ప్రార్థన లను సరికొత్తగా నిర్వచిస్తోంది (మత్తయి 5:23,24). ప్రార్థనకన్నా, అర్పణకన్నా నిర్దోషమైన హదయానికే దేవుడు విలువనిస్తాడు.

# ఎలక్షన్లలో వాలంటీర్లకు విధులు అప్పగించొద్దు

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):**
వాలంటీర్ల విధులపై స్పష్టత ఇచ్చింది కేంద్ర ఎన్నికల సంఘం. వచ్చే ఎలక్షన్లలో వీరికి విధులు అప్పగించవద్దని చెప్పింది సీఈసీ. సచివాలయ సిబ్బందికి కేవలం ఇంకు పూసే పనే అప్పజెప్పాలంది. ఎన్నికలు వచ్చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా పార్లమెంటుకు.. ఏపీతోపాటు కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఏపీలో ఈ అసెంబ్లీ వార్ వాడివేడిగా జరగబోతుందన్నది అందరికీ తెలుసు. ఇప్పటికే అధికార, విపక్షాల మధ్య వెర్బల్ వార్ నడుస్తోంది. బోగస్ ఓట్లతోపాటు.. చాలా అంశాల్లో ఒకరిపై ఒకరు సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఈసీ కీలక ఆదేశాలు జారీచేసింది. ఏపీలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లకు ఎన్నికల విధులపై స్పష్టత ఇచ్చింది ఎన్నికల సంఘం. ఈ ఆదేశాలను ఏపీ సీఈవో మీనా.. కలెక్టర్లకు ఫార్వర్డ్ చేశారు. వాలంటీర్లకు ఎన్నికల విధులు అప్పగించవద్దంటూ ఆర్డర్స్ పాస్ చేశారు. ఇక సచివాలయ సిబ్బందికి కేవలం ఇంకు పూసే పని ఇవ్వాలన్నారు. వాలంటీర్లను ఎన్నికల విధులు కాకుండా.. వేరే పనులకు వాడుకోవచ్చన్నారు. వీరు ప్రతి పోలింగ్ బూత్‌లో ఒకరు మాత్రమే ఉండాలని ఆదేశించారు. గతంలో బూత్ లెవెల్ ఆఫీసర్‌గా పనిచేసిన వారిని తీసుకోవద్దన్న స్పష్టం చేసింది సీఈసీ. వాలంటీర్లను ఏయే పనులకు వాడతారన్నదానిపై ఇప్పటికింకా స్పష్టత లేదు. అయితే ఇప్పటికే అధికార పార్టీ వాలంటీర్లను తమ సైనికులుగా చెప్పుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘ ఆదేశాలు రావడం వారికి కాస్త ఇబ్బందే. వాలంటీర్ వ్యవస్థను అడ్డంపెట్టుకుని వైసీపీ గెలవాలని చూస్తోందంటూ ప్రతిపక్షాలు ఇప్పటికే విమర్శలు చేస్తున్నాయి. ఇప్పటికైతే పెన్షన్లపంపిణీ, రేషన్ సరఫరా కోసమే వాలంటీర్లను వాడుతోంది ప్రభుత్వం. కోవిడ్ సమయంలో వారు చేసిన సేవలకు గాను గతంలో అవార్డులు, రివార్డులు కూడా ప్రకటించింది. ఈ ఏడాది కూడా వారి సేవలకు అవార్డులు ఇవ్వాలని చూస్తోంది. సేవా రత్న పేరుతో కొందరికి రివార్డులు భారీగా అందజేసే కార్యక్రమం కూడా జరుగుతోంది.



# రెబల్ ఎమ్మెల్యేల విచారణ, చర్యలపై ఉత్కంఠ

## స్పీకర్‌కు లేఖ రాసిన ముగ్గురు రెబల్ ఎమ్మెల్యేలు

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో రెబల్ ఎమ్మెల్యేల విచారణ, చర్యలపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.. తాజాగా మరోసారి స్పీకర్ తమ్మినేని సీతారాంకు లేఖ రాశారు ముగ్గురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యేలు.. చీఫ్ విప్ ప్రసాద్ రాజు తమకు వ్యతిరేకంగా సమర్పించిన ఆధారాలు ఇండియన్ ఎవిడెన్స్ ఆక్ట్ ప్రకారం చెల్లవు అని తమ లేఖలో పేర్కొన్నారు. ప్రసాద్ రాజు సమర్పించిన వీడియోలు ఒరిజినల్ అని ఆయా సంస్థలు నుండి సర్టిపై కాపీలను తెప్పించాలని.. స్పీకర్‌కు



రాసిన లేఖలో పేర్కొన్నారు ముగ్గురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.అయితే, ఈ వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలపై లేఖపై స్పందించిన చీఫ్ విప్ ప్రసాద్ రాజు.. రెబల్ ఎమ్మెల్యేలు ఉద్దేశ్యపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఏవో కారణాలు చెబుతూ విచారణకు హాజరు కావడం లేదని దుయ్యబట్టిన ఆయన.. రెబల్ ఎమ్మెల్యేలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు బహిరంగంగానే ఉందన్నారు. ఇక మరోసారి రెబల్ ఎమ్మెల్యేలకు అవకాశం ఇవ్వొద్దు.. వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ తమ్మినేని సీతారాంను కోరినట్టు పేర్కొన్నారు చీఫ్ విప్ ప్రసాద్ రాజు. కాగా, ముగ్గురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యే లకు నోటీసులు ఇచ్చిన స్పీకర్ తమ్మినేని సీతారాం.. ఇవాళ ఉదయం 11 గంటలకు విచారణఖు హాజరు కావాలని ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు.. రెబల్ ఎమ్మెల్యేలు వస్తారన్న ఉద్దేశంతో అసెంబ్లీలోని తన కార్యాలయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం ఎదురుచూడగా.. హాజరు అయ్యేందుకు మరింత సమయం కావాలంటూ ఆ ముగ్గురు వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు లేఖలు రాశారు.

# వెనక్కి తగ్గని రైతులు..

## సరిహద్దుల్లో భారీగా మోహరించిన బలగాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):**
పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ ఛలో ఢిల్లీ పేరుతో ఆందోళన చేపట్టిన రైతులు వెనక్కి తగ్గడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్రంలో మూడో విడత రైతులతో చర్చలు జరుపనుంది.




చండీగఢ్‌లో సాయంత్రం ఐదు గంటలకు రైతు సంఘాల నేతలతో కేంద్రమంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద రాయ్ చర్చలు జరుపనున్నారు. మరోవైపు.. కొందరు రైతులు పంజాబ్‌లో రైల్ రోకో చేపట్టారు. పట్టాలపై కూర్చుని రైళ్లను దిగ్బంధించారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రైతులు మూడు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీకి చేరుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులోని శంభు వద్ద వేల మంది మోహరించారు. పంజాబ్‌లోని పలు ప్రాంతాల నుంచి అక్కడికి రైతులు భారీగా చేరుకుంటున్నారు. జాతీయ రహదారి అంతా ట్రాక్టర్లతో నిండిపోయింది. హర్యానాలోని జింద్ జిల్లా దాతా సింగ్‌వాలా ఖనౌరీ సరిహద్దు వద్ద కూడా రైతులు భారీగా మోహరించి ఉన్నారు. రెండు చోట్లా బారికేడ్లను, ముళ్ల కంచెలను ఏర్పాటు చేశారు. పంజాబ్, హర్యానా సరిహద్దులతో పాటు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. భారీగా బలగాలను మోహరించారు. డ్రోన్లతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రైతుల నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. హర్యానా నుంచి నగరంలోకి ప్రవేశించే మార్గంలో పెద్ద ఎత్తున సిమెంటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని మార్గాల్లో వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. 144 సెక్షన్ అమలుతోపాటు రోడ్లపై పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# ఏపీలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ పేరిట కొత్త పార్టీ

## రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ప్రకటన

**అమరావతి,ఫిబ్రవరి14(వెలుతురు):**
ఎన్నికల వేళ ఏపీలో కొత్త రాజకీయ పార్టీ పురుడు పోసుకుంది. జగన్ మెచ్చిన అధికారే.. కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ పేరిట పార్టీని ప్రకటించారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన అధికజన మహాసంకల్ప సభలో పార్టీ పేరును ప్రకటించారు విజయ్ కుమార్. ఈ సందర్భంగా సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల కోసం యుద్ధం చేస్తా అంటున్నానన్న జగన్.. పెత్తందార్లు దోచుకున్న భూములను పేదలకిచ్చి నిజాయితీ చాటుకోవాలన్నాని అన్నారు. పేదల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని.. వారి ఆస్తులను తిరిగి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సర్వే చేయించి అసలైన లబ్ధిదారులకే భూములు ఇవ్వాలన్నారు విజయ్ కుమార్. గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేవని.. ఆసుపత్రులకు వెళ్లలేక ఎంతో మంది గిరిజన మహిళలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్‌కుమార్ గతంలో ఏపీ సీఎం జగన్ ప్రభుత్వంలో కీలక భూమిక పోషించారు. ఆ క్రమంలోనే ఆయనపై సీఎం జగన్ ఎన్నోసార్లు ప్రశంసలు కురిపించారు. జగన్‌కు బాగా దగ్గరవడంతో విజయ్ కుమార్.. వైసీపీలో చేరుతారని.. ప్రకాశం జిల్లా నుంచి అసెంబ్లీ పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపించాయి. ఆ క్రమంలో విజయ్ కుమర్ పాదయాత్ర కూడా చేశారు. అతి త్వరలోనే ఆయన జగన్ పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతున్న సమయంలోనే.. పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. విజయ్ కుమార్ పోటీ చేయాలని భావించిన నియోజక వర్గంలో.. వైసీపీ కొత్త పార్టీని ప్రకటించింది. పార్టీ తీరుతో ఆయన తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలోనే కొత్త పార్టీ పెట్టారు.సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగిన ఐఏఎస్ అధికారుల్లో ఒకరిగా విజయ్‌కుమార్‌కు పేరుంది. ముఖ్యంగా ఏపీలో వాలంటీర్ వ్యవస్థ, కొత్త జిల్లాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. విద్యాశాఖతోపాటు అనేక




శాఖల్లో పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు విజయ్ కుమార్. అంతేకాదు నెల్లూరు, ఒంగోలు, కృష్ణా జిల్లాలకు కలెక్టర్‌గానూ సేవలందించి.. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారు. విధులకు దూరమయినా.. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఐక్యతా విజయపథంతో పేరుతో పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి.. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకున్నారు. గతేడాది జులై 23న తిరుపతి జిల్లా తడ నుంచి విజయ్ కుమార్ పాదయాత్ర ప్రారంభమైంది. అక్కడి నుంచి కాకినాడ జిల్లా తుని వరకు 2,729 కిలోమీటర్ల మేర నడిచి... 147 రోజుల పాటు 1250 గ్రామాలు, పట్టణాల్లో పేదల సమస్యలపై అధ్యయనం చేశారు. ఏపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల పేదలకు స్వేచ్ఛ కరువైందన్న ఆయన.. వారి అభ్యున్నతి కోసమే పార్టీ పెడుతున్నట్లు తెలిపారు.

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(వెలుతురు):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఒక్కొక్క పార్టీ కూటమి నుంచి వైదొలుగుతున్నాయి. ఇప్పటికే కూటమిలో ప్రధాన పార్టీలు కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనువడు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఆయన దారిలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమ్ ఆద్మీ కూడా కూటమిని విస్మరించి లోక్ సభ ఎన్నికలపై గురి పెట్టింది. తాజాగా కూటమికి మరో మరో ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా నేషనల్ కాన్ఫరెన్స్ తన మెరిట్‌తో ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంత వరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేయాలను కుంటున్నాను. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని Mr.అబ్దుల్లా ఈ సందర్భంగా స్పందించారు. మూడు సార్లు మాజీ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, భారతదేశ కూటమికి బలమైన వోటర్. ప్రతిపక్ష కూటమి అయిన ఇండియాకు అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అబ్దుల్లా తన పార్టీ ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకుందో వివరించలేదు. "ఈ కూటమిపై ఇకపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని మిస్టర్ అబ్దుల్లా అన్నారు. గత నెలలో మిస్టర్ అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిస్టర్ అబ్దుల్లా ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనం దేశాన్ని రక్షించాలంటే, మనం విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలి" అని పేర్కొన్నాడు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) అబ్దుల్లాకు సమన్లు జారీ చేసింది. సంబంధం లేని పార్టీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం, అసోసియేషన్ ఖాతాల నుండి వివరించలేని నగదు ఉపసంహరణల ద్వారా నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. అయితే Mr.అబ్దుల్లా సమన్లను దాటవేశారు.

# తిరుపతిలో ఏనుగుల బీభత్సం

## ఏనుగుల గుంపు దాడిలో రైతుకు తీవ్ర గాయాలు

**తిరుపతి,ఫిబ్రవరి14(వెలుతురు):**
తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కండ్రిగ గ్రామంలో బుధవారం రాత్రి తన తోట వద్ద కాపలాగా ఉన్న రైతుకు అడవి ఏనుగుల గుంపు దాడిలో తీవ్ర గాయాలయ్యాయి. రైతు మనోహర్ రెడ్డిని ఇతర రైతులు రక్షించారు. అటవీ శాఖాధికారులకు సమాచారం అందించి తీవ్ర గాయాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి సమీపంలో ఉన్న తన తోటలో రైతు ఉన్నాడు. అతని కుడి చేతికి ఫ్రాక్చర్ తో పాటు అనేక గాయాలయ్యాయి. రుయా ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు అటవీ శాఖ వర్గాలు తెలిపాయి. చిన్న రామాపురం గ్రామపంచాయతీలోని యామలపల్లి, కొండ్రెడ్డి ఖండ్రిగలోని ఎక్కువగా పండ్లతోటలను లక్ష్యంగా చేసుకుని గత 20 రోజులుగా సుమారు 17 అడవి ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తున్నట్లు రైతులు తెలిపారు. గత 20 రోజులుగా జంబోల మంద ఆహారం, నీటి కోసం జనావాసాల్లోకి వస్తూ అరటి, ఇతర తోటలు, రిజర్వు చేయబడిన అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న మానవ నివాసాలను లక్ష్యంగా చేసుకుంది. గ్రామస్తులు పండ్లతోటలను సందర్శించి వ్యవసాయం



చేయలేకపోతున్నారని, అడవి ఏనుగులను తిరిగి అడవుల్లోకి పంపించాలని రైతులు అటవీ శాఖను కోరారు. "ఏనుగుల దాడి గురించి మేం భయపడుతున్నాము. మా గ్రామాలకు సమీపంలోని ప్రాంతాల్లో ఏనుగల మంద తరచుగా పర్యటిస్తోంది" అని యామనపల్లికి చెందిన ఓ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. "నేను నా ఒక ఎకరం భూమిని పండ్లతోటను సాగు చేశాను.

కానీ అది అడవి ఏనుగుల వల్ల దెబ్బతిన్నది" అని రైతులు చెబుతున్నారు. కాగా ఏపీలో చిత్తురు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏనుగులు తరుచుగా జనవాసాల్లోకి వస్తూ స్థానికులను, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు న్నాయి. అడవుల్లో వాటికి కావాల్సిన సౌకర్యాలు లేకపోవడమో, వేటగాళ్ల సమస్యతోనో కానీ తరుచుగా జనాల్లోకి వస్తున్నాయి. ఈ కారణంగా చేతికొచ్చే పంటలు సైతం దెబ్బతింటున్నాయి. రైతులు సైతం గాయాలపాలవుతున్నారు. అటవీ అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నా ఏనుగులు మాత్రం అటవీ ప్రాంతాలను దాటుకొని బయటకొస్తున్నాయి.

# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

## కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత


**హైదరాబాద్,ఫిబ్రవరి14(వెలుతురు):**
వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్దతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.

గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్దతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్దతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మరోవైపు చివాలయం ప్రాంగణం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. దేశానికి చేసిన సేవల రీత్యా రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. కానీ, తెలంగాణ తల్లి తెలంగాణకు అత్యంత ముఖ్యం. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కారణం

## సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ

**సందేశ్‌ఖలీ,ఫిబ్రవరి14(వెలుతురు):** సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆ ప్రాంతంలో అశాంతికి ఆర్ఎస్ఎస్ కారణమని దుయ్యబట్టారు. బీజేపీ లక్ష్యం కేవలం టీఎంసీ లీడర్లే అని అన్నారు. ఈ కేసులో నిందితులుగా తేలితే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నేను ఎవరికీ అన్యాయం జరగనివ్వనని ఆమె అన్నారు. సందేశ్‌ఖలీకి తమ ప్రభుత్వం మహిళా కమిషన్‌ని పంపిందని, పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశామని, 17 మందిని అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు. షేక్ షాజహాన్ అకృత్యాలకు నిరసనగా వరసగా ఏడో రోజు సందేశ్‌ఖలీలో ఆందోళనలు మిన్నంటాయి. బుధవారం బీజేపీ చీఫ్ మజుందార్ మహిళలకు సంఘీభావం ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాటలో ఆయనకు గాయాలయ్యాయి. షాజహాన్, అతని అనుచరులు బలవంతగా ప్రజల భూముల్ని స్వాధీనం చేసుకుని, మహిళలను లైంగికంగా వేధించారని ఆరోపించారు. రేషన్ కుంభకోణంలో ఈడీ దర్యాప్తు సందర్భంగా అధికారులపై జనవరి 5న షేక్ షాజహాన్ అతని గుండాలు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటన తర్వాత నుంచి అతను పరారీలో ఉన్నాడు. బంగ్లాదేశ్ పారిపోయాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇతనికి రాష్ట్రంలోని టీఎంసీ ప్రభుత్వం, సీఎం మమతా మద్దతు ఇస్తోందని బీజేపీ ఆరోపించారు. ఇదిలా ఉంటే, పశ్చిమ బెంగాల్ సందేశ్‌ఖలీ



అట్టుడుకుతోంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) నేత షేక్ షాజహాన్, అతని అనుచరులు చేసిన అఘాయిత్యాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన వీరిపై అక్కడి మహిళలు చీపుళ్లు, కర్రలతో ఎదురుతిరిగారు. దీంతో ఒక్కసారిగా ఈ చిన్న గ్రామం జాతీయ వార్తల్లో ప్రధానాంశంగా మారింది. మహిళలు, యువకులు చేస్తున్న ఈ ఆందోళనలకు ప్రధాన ప్రతిపక్షం బీజేపీ మద్దతు ఇచ్చింది. బీజేపీ చీఫ్ మజుందార్, ఇతర నేతలు టీఎంసీ గుండాలను అరెస్ట్ యాలని డిమాండ్ చేస్తూ ఆందోళనల్లో పాల్గొంటున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com